


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 77 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | మంగళవారం 26 నవంబర్ 2024 | పేజీలు : 12 | వెల : 2/-

### పార్లమెంట్‌లో జమిలి బిల్లు వేళ

## ప్రధాని కీలక పిలుపు..!!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఇదే సమయంలో ప్రధాని మోదీ కీలక పిలుపు ఇచ్చారు. ఇండియా కూటమిని టార్గెట్ చేసారు. ఈ సమావేశాల్లో 16 కీలక బిల్లులను ప్రవేశ పెట్టనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. వక్ఫ్ సవరణ.. జమిలి బిల్లును ఈ సమావేశాల్లో నే తీసుకొచ్చేందుకు

మిగతా 2

### మహారాష్ట్ర

## సీఎం రేసులో బిగ్ ట్విస్ట్



**ముంబై :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి సాధించిన ఘన విజయం తర్వాత 72 గంటల్లో ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి తలెత్తింది. మహా రాష్ట్ర అసెంబ్లీ గడువు ఇప్పటికే ముగియడంతో ఇవాళ

మిగతా 2



# కుప్పంతోనే మొదలు..!

## అదానీ-జగన్ వివాదం వేళ చంద్రబాబు కీలక నిర్ణయం

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో సౌర విద్యుత్ ప్రాజెక్టుల కోసం అదానీ గ్రూప్ కు చెందిన అదానీ గ్రీన్ ఎనర్జీ సంస్థకు కాంట్రాక్టులు కట్టబెట్టేందుకు మాజీ సీఎం వైఎస్ జగన్..రూ.1750 కోట్ల ముడుపులు తీసుకున్నారనే ఆరోపణలు వచ్చాయి. వీటిపై అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్బీఐ విచారణలో పలు కీలక అంశాలు వెలుగు చూడటం, వీటిపై అక్కడి కోర్టుల్లో అభియోగాలు నమోదు కావడం జరిగిపోయాయి. దీనిపై ఏపీ ప్రభుత్వం తరపున విచారణ జరిపే విషయంలో మల్లగుల్లాలు పడుతున్న సీఎం చంద్రబాబు.. ఇవాళ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఏపీలో సౌర విద్యుత్ కొనుగోళ్ల కోసం గత వైసీపీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సంస్థ సెకీతో కుదుర్చుకున్న ఒప్పందంలో భారీ మొత్తం చేతులు మారిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ సీఎం చంద్రబాబు ఇవాళ సౌర విద్యుత్ ప్రాజెక్టులపై సమీక్షించారు. పీఎం సూర్య ఘర్, కుసుమ్ వంటి ప్రాజెక్టులపై చర్చించిన చంద్రబాబు.. కొన్ని కీలక నిర్ణయాలు కూడా తీసుకున్నారు. ఇందులో ముఖ్యంగా తన నియోజకవర్గం కుప్పంలో 100 శాతం సౌర విద్యుత్ ఇచ్చే పైలట్ ప్రాజెక్టు కూడా ఉంది. రాష్ట్రంలో వంద శాతం సోలార్ విద్యుత్ సరఫరా కోసం తన నియోజకవర్గం కుప్పంలో పైలట్ ప్రాజెక్టు ప్రారంభించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. త్వరలో ఇది కార్యరూపం

మిగతా 2

### జగన్ డీల్ రద్దు,

## సీబీఐ విచారణ

**లేకపోతే మీమీద డౌట్స్-బాంబు పేల్చిన షర్మిల**



ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు నుంచే అందులో పార్టీలకు మద్దతుగా వ్యవహరిస్తున్న పీసీసీ ఛీఫ్ షర్మిల.. తాజాగా రూటు మార్చారు. కూటమి ఇచ్చిన ఎన్నికల

మిగతా 2

## మహిళల రక్షణ కోసం శక్తివంతమైన చర్యలు

***మహిళా రక్షక్ పోలీసులు అవగాహన ర్యాలీ.. స్త్రీహింస వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం అవగాహన ర్యాలీ ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించిన జిల్లా మహిళా రక్షక్ పోలీసులు.***



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు స్త్రీ హింస వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా కోటగుమ్మం నుంచి మెయిన్ రోడ్ మీదగా కోటిపల్లి బస్టాండ్ వరకు అవగాహన ర్యాలీ, ఫుట్ పెట్రోలింగ్ ను తూర్పుగోదావరి జిల్లా మహిళా రక్షక్ టీం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ మహిళలపై

మిగతా 2

## సభ్యత్వ నమోదులో టీడీపీ రికార్డ్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ సారధ్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సరికొత్త రికార్డు సృష్టించింది. జెట్ స్పీడ్ తో ముందుకు సాగుతూ చరిత్రను తిరగ రాస్తోంది. పార్టీ స్థాపించిన గత 43ఏళ్లలో ఇదివరకెన్నడూ లేనివిధంగా అతితక్కువ సమయంలో అరకోటి సభ్యత్వం పూర్తిచేసి పసుపు జెండా సత్తా చాటారు. గత నెల 26వ తేదీన ప్రారంభమైన సభ్యత్వ నమోదు సరికొత్త రికార్డుల దిశగా దూసుకెళ్తోంది. కేవలం 29 రోజుల వ్యవధిలో 50 లక్షల మార్కును దాటిపోయింది. అధికారంతో సంబంధం లేకుండా తెలుగుజాతి ప్రయోజనాల కోసం 43ఏళ్లుగా అవిశ్రాంతంగా శ్రమిస్తున్న పార్టీ తెలుగుదేశం. ప్రాంతీయ పార్టీగా ఆవిర్భవించి జాతీయస్థాయిలో తమ గళాన్ని విన్పిస్తోంది. అధునాతన విధానాలతో దేశంలోని ఇతర ప్రాంతీయ పార్టీలకు ఆదర్శంగా నిలుస్తోంది. గతానికి భిన్నంగా అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఈసారి మెంబర్షిప్ డ్రైవ్ కొనసాగుతోంది. లోకేష్ ఆదేశాలతో పార్టీలో సరికొత్త రిఫరల్ సిస్టంకు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర,

మిగతా 2


### శెట్టిబలిజ సంఘీయులకు

## అండగా నిలబడాలి

*వైభవంగా శెట్టిబలిజ వనసమారాధన*

*చైర్మన్ కుడుపూడి సత్తిబాబుకు ఘన సత్కారం*

*మహిళలు, చిన్నారులకు ఆటల పోటీల్లో బహుమతులు ప్రధానం*



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రూరల్ స్థానిక శాటిలైట్ సిటీ శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శెట్టిబలజ సంఘీయుల కార్తీక వనసమారాధన కార్యక్రమం ఆదివారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన నాయకులు మాట్లాడుతూ రాజకీయ పార్టీలు వేరని, సంఘాలు వేరని సంఘం పిలుపునిస్తే ఎటువంటి కార్యక్రమాన్నైనా విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని కోరారు. " శాటిలైట్ సిటీ రోడ్లో ఉన్న పిల్లి సుబ్రహ్మణ్యంతోటలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం,మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, శెట్టిబలిజ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ కుడుపూడి సత్తిబాబు, మాజీ ఛైర్మన్ పాలిక శ్రీను, టీడీపీ యువ

మిగతా 2



### పవన్‌కు

## ఢిల్లీ పిలుపు

**కీలక బాధ్యతలు..!!**

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ రాజకీయంగా కీలకంగా మారుతున్నారు. ఎన్డీఏలో భాగస్వామిగా

మిగతా 2

## రుడా పరిధిలో అభివృద్ధి నాప్రధాన లక్ష్యం



3

### వినతులను పరిశీలించి

## చట్ట పరిధిలో పరిష్కరించాలి

*పోలీసు"పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం"కార్యక్రమంలో 29అర్జీల స్వీకరణ*

*నిర్ధేశించిన సమయంలో చట్టపరిధిలో అర్జీలు పరిష్కరించాలి*

*జిల్లా ఎస్పీ డి.నరసింహా కిషోర్*



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టా త్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం"(పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నిర్వహించి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి, వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకుని, వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చినారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గల సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అర్జీలకు నాణ్యతతోపాటు నిర్ధేశించిన సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి నాణ్యతతో చట్ట పరిధిలో వాటినీ పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నేటి పోలీసు "పి.జి.ఆర్.ఎస్"

మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## హెచ్చరిక.. మార్గదర్శనం

**మహారాష్ట్ర, జార?ండ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో అధికార కూటములు గెలుపొందాయి. మహారాష్ట్రలో బిజెపి, ఏక్‌నాథ్ షిండేకు చెందిన శివసేన, అజిత్ పవార్‌కు సంబంధించిన ఎన్‌సిపి మహాయుతి ఫ్రంట్ సాధించిన అనూహ్య విజయం ఆశ్చర్యపరుస్తుంది. 288 స్థానాలున్న మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన సాధారణ మెజార్టీ 145 స్థానాలు కాగా మహాయుతికి 234 స్థానాలొచ్చాయి. కాంగ్రెస్, ఉద్ధవ్ థాకరేకు చెందిన శివసేన, శరద్ పవార్‌కు సంబంధించిన ఎన్‌సిపి ఫ్రంట్ మహా వికాస్ అఘాడీ (ఎంవిఎ)కి 48 సీట్లే దక్కాయి. అంచనాలకు మించి ఓట్లు, సీట్లు రావడానికి బిజెపి సహజసిద్ధంగా ప్రయోగించిన హిందుత్వ కార్డు, అస్తిత్వ రాజకీయాలు ప్రధాన కారణం. కుల, మత, ప్రాంతీయ భావాలను తనకు అనుకూలంగా మరల్చుకోవడంలో, ఓట్లను సమీకరించడంలో సక్సెస్ అయిందని ఎన్నికల ఫలితాలను చూస్తే అర్థమవుతుంది. మరాఠా కోటాను తానే తెరమీదకు తెచ్చి, నిరసనగా ఆందోళనలు చేస్తున్న తరగతులను సైతం తన వైపు తిప్పుకుంది. ఉచిత పథకాలొద్దని విపక్షాలకు సుద్దులు వల్లించే బిజెపి, అధికారం కోసం పలు సంక్షేమ పథకాలను ప్రకటించింది.**

**గిరిజన రాష్ట్రం జార?ండ్‌లో జెఎంఎం నేతృత్వంలోని కూటమి ఘన విజయం బిజెపికి మింగుడు పడని వ్యవహారం. రాష్ట్రంలో 81 స్థానాలకుగాను జెఎంఎం ఫ్రంట్ 56 సీట్లు గెలుపొందింది. బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎకి కేవలం 24 సీట్లొచ్చాయి. అవినీతి ఆరోపణల కేసులో జెఎంఎం చీఫ్, ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను కేంద్ర బిజెపి సర్కార్ జైలులో పెట్టించింది. సార్వత్రిక ఎన్నికలకు బయటికి రానీయలేదు. బెయిల్ రాకుండా అడ్డుకుంది. సుప్రీం కోర్టు ఆదేశాలతో మాత్రమే హేమంత్‌కు బెయిల్ లభించింది. హేమంత్ జైలులో ఉండగా కొన్నాళ్ళు సిఎంగా పని చేసిన ఆయన సోదరుడు చెంపయి సోరెన్‌ను బిజెపి తమలో చేర్చుకున్నా, ప్రధాని మోడీ, ఇతర బిజెపి పెద్దలు హేమంత్ అవినీతి పరుడంటూ పెడబొబ్బలు పెట్టినా, మత విద్వేషాలు, ఎస్‌టి, నాన్-ఎస్‌టి విద్వేషాలు రెచ్చగొట్టినా ఆ కుట్రలను పటాపంచలు చేసి జెఎంఎం ఫ్రంట్‌కు ప్రజలు ఘన విజయం అందించారు. హేమంత్‌పై బిజెపి చర్యలన్నీ రాజకీయ కక్షతో కూడుకున్నవని గ్రహించి జెఎంఎం ఫ్రంట్‌కు రెండోసారి పట్టం కట్టి తమ విశ్వాసాన్ని చాటుకున్నారు. హేమంత్ సారథ్యంలోని ప్రభుత్వమే తమ హక్కులను పరిరక్షిస్తుందని ఆదివాసీలు, ఇతరులు సైతం నమ్మారు. జెఎంఎం కూటమి విజయానికి అది ప్రకటించిన, ఇంతకు ముందు అమలు చేసిన సంక్షేమ పథకాలూ కారణమే. మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికల ఫలితాలు పలు హెచ్చరికలతో పాటు మార్గదర్శనమూ కావిస్తున్నాయి. ప్రపంచ ద్రవ్య పెట్టుబడికి, నయా-ఉదారవాద విధానాలకు దేశానికి మహారాష్ట్ర ముఖద్వారం. ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయం నాగ్‌పూర్ ఈ రాష్ట్రంలోనిదే. అందుకే మహారాష్ట్ర చేజారి పోకుండా ఎన్నికల ప్రకటనలో జాప్యం సహా అన్ని పాచికలనూ బిజెపి వాడింది. లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించిన విపక్ష ఎంవిఎ చివరి వరకు ఓవర్ కాన్ఫిడెన్స్‌లో ఉంది. సీట్ల సర్దుబాట్లలో అసంతృప్తులు, పార్టీల ఆధిపత్య ధోరణి ఎంవిఎను ఘోరంగా దెబ్బతీసింది. జార?ండ్‌లో బిజెపి కుయుక్తులను జెఎంఎం కూటమి సమర్ధవంతంగా ఎదుర్కొని విజయ తీరాలు చేరింది. మహారాష్ట్రలో మోడీ చరిష్మా పని చేసిందని ఊరేగుతున్న బిజెపికి జార?ండ్‌లో అదేమైందో విశదీకరిస్తే బాగుంటుంది. అటవీ రాష్ట్రమైన జార?ండ్‌లో సహజ వనరులను అదానీ, ఇతర కార్పొరేట్లకు ధారాదత్తం చేయాలన్న బిజెపి పన్నాగం పారలేదు. వయనాడ్‌లో ప్రియాంక గెలుపు ఊహించినదే. దేశ వ్యాప్తంగా ఉప ఎన్నికలు జరిగిన 46 అసెంబ్లీ స్థానాల్లో అత్యధికంగా అధికార కూటములు, పార్టీలు నెగ్గాయి. మహారాష్ట్రలో దహాను స్థానంలో సిపిఎం జయకేతనం వామపక్ష, ఆదివాసీ హక్కుల, కార్మిక, ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తినిస్తుంది. సార్వత్రిక ఎన్నికల్లో స్వంతంగా మెజార్టీ కోల్పోయి కేంద్రంలో సంకీర్ణ సర్కారు నడుపుతున్న బిజెపికి హర్యానా, మహారాష్ట్ర గెలుపులు ఊతమిస్తున్నాయి.**



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## ప్రధాని కీలక పిలుపు..!!

కేంద్రం సిద్ధం అవుతోంది. పార్లమెంటులో ఆరోగ్యకరమైన చర్చ జరగాలని సూచించారు. ఈ సమావేశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. ప్రధాని వ్యాఖ్యలు మహారాష్ట్రలో విజయం తరువాత బీజేపీ ముఖ్యుల్లో జోష్ కనిపిస్తోంది. నేటి నుంచి ప్రారంభం అయిన పార్లమెంట్ సమావేశాల వేళ ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేసారు. శీతాకాల సమావేశాలు కావడంతో వాతావరణం చల్లగా ఉంటుందని ప్రధాని అభిప్రాయపడ్డారు. విపక్షాలను ప్రధాని మోదీ టార్గెట్ చేసారు. కొద్దిమంది వ్యక్తులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారని ప్రస్తావించారు. ఆ వ్యక్తులు తమ బాధ్యతలను అస్సలు పట్టించుకోవడం లేదన్నారు. పార్లమెంట్‌లో సానుకూల చర్చలు జరగాలని కోరుకుంటున్నట్లు ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. టార్గెట్ కాంగ్రెస్ రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిందని ప్రధాని మోదీ గుర్తు చేసారు. పార్లమెంటులో రాజ్యాంగ అమలు ఉత్సవాలు ఐక్యంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. సమావేశాల్లో సానుకూల చర్చలు జరగాలని కోరుకుంటున్నానని చెప్పారు. పార్లమెంటులో వీలైనంత ఎక్కువమంది సభ్యులు చర్చల్లో పాల్గొనాలని సూచించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సభలో అర్థవం తమైన చర్చలు జరగాలని ఆకాంక్షించారు. కొందరు స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పని చేస్తున్నారని ప్రధాని మండిపడ్డారు. ప్రారంభం – వాయిదా పార్లమెంట్ సమావేశాల్లో చర్చలు సభా గౌరవ మర్యాదలకు అనుగుణంగా జరగాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా వ్యాఖ్యానించారు. సభా సంప్రదాయాలు.. వ్యవహారాలను స్ఫూర్తిగా తీసుకుని సభల్లో మంచి చర్చలు జరపాలని ఎంపీలకు ఓం బిర్లా సూచించారు. పార్లమెంటులో ఏమేం అంశాలు చర్చించాలన్నదానిపై కాంగ్రెస్ ఎంపీలకు నిర్దేశించింది. ఆదానీ వ్యవహారం పై జేపీసీని నిర్వహించాలని డిమాండ్ చేస్తూ వాయిదా తీర్మానం నోటీసు ఇచ్చారు. సమావేశాలు ప్రారంభం అయిన వెంటనే సభ వాయిదా పడింది.

## మహారాష్ట్ర సీఎం రేసులో బిగ్ ట్విస్ట్

ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వ ఏర్పాటుపై నిర్ణయం తీసుకోక తప్పడం లేదు. ఈ నేపథ్యంలో మహారాష్ట్రకు కొత్త సీఎంగా ఎవరికి ఛాన్స్ దక్కబోతోందన్న ఉత్కంఠ నెలకొంది. ఇలాంటి సమయంలో భారీ ట్విస్ట్ ఎదురైంది. మహారాష్ట్ర సీఎంగా గత మూడేళ్లుగా అధికారం చెలాయించిన ఏక్ నాథ్ షిండే కు తిరిగి పగ్గాలు అప్పగించాలని ఆయన పార్టీ నేతలు కోరుతుండగా.. బీజేపీ మాత్రం ఇందుకు ససేమిరా అంటోంది. 132 సీట్లు సాధించిన తమను కాదని సీఎం పదవిని 50 సీట్లు సాధించిన శివసేనకు ఎలా ఇస్తామని ప్రశ్నిస్తోంది. దీంతో గత మూడేళ్లలో షిండే పాలన వల్లే తిరిగి తాము అధికారంలోకి వచ్చామని శివసేన గుర్తుచేస్తోంది. ఈ తరుణంలో సీఎం రేసులో లేని మరో భాగస్వామి అజిత్ పవార్ కీలకంగా మారారు. “%-%మోదీ బొమ్మ ఉంటే చాలు..%-%: గంపగుత్తగా ఓట్లు” మహారాష్ట్ర కొత్త సీఎం ఎంపికలో అజిత్ పవార్ కీలకంగా మారారు. ఇంకా చెప్పాలంటే ఇప్పుడు ఆయనే కింగ్ మేకర్. ఎలాగో సీఎం కాలేని పరిస్థితుల్లో కొత్త ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ కు అండగా నిలవడం ద్వారా ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం సహా కీలక పదవులు తీసుకోవాలని అజిత్ పవార్ పట్టుదలగా ఉన్నారు. దీంతో షిండేకు బీజేపీతో కలిసి షాకివ్వాలని అజిత్ పవార్ భావిస్తున్నారు. అదే జరిగితే ఇవాళ సాయంత్రానికి ఫడ్నవీస్ సీఎంగా ఎంపికకావడం లాంఛనంగా కనిపిస్తోంది.అజిత్ కింగ్ మేకర్ గా ఆయనే సీఎం..

## కుప్పంతోనే మొదలు..!

దాల్చనుంది. దీంతో పాటు రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు సౌర విద్యుత్ ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు.ఇందుకోసం సౌర విద్యుత్ పరికరాల ఏర్పాటుపైనా చంద్రబాబు అధికారులతో చర్చించారు. వీటితో పాటు సోలార్ విలేజ్ పథకంపైనా అధికారులకు పలు సూచనలు చేశారు.

**సలహాదారు చాగంటికి చంద్రబాబు, లోకేష్ సలహాలివే..!**

ఏపీలో తాజాగా విద్యార్థుల నైతిక విలువల ప్రభుత్వ సలహాదారుగా కేబినెట్ హోదాతో నియమితులైన ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు ఇవాళ సీఎం చంద్రబాబు, ఆయన కుమారుడు, ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ తో విడివిడిగా భేటీ అయ్యారు. తాజాగా సలహాదారుగా బాధ్యతలు చేపట్టిన ఆయన వీరిద్దరినీ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు, లోకేష్ ఆయనకు కర్తవ్య బోధ చేశారు. ముందుగా విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ను చాగంటి కోటేశ్వరరావు కలిశారు. రాష్ట్రంలో తాజా పరిస్థితులపై చర్చించారరు. విద్యార్థుల్లో మహిళలు, పెద్దలు, గురువులపై గౌరవం పెంపొందించేలా ప్రత్యేకంగా పాఠ్యాంశాలు రూపొందించాలని నిర్ణయించామని, ఇందుకు మీ వంటి పెద్దల అమూల్యమైన సలహాలు అవసరమని లోకేష్ తెలిపారు. దీనికి స్పందనగా విద్యార్థుల్లో నైతిక విలువలు, సత్ప్రవర్తన పెంపొందించేందుకు తమ వంతు సలహాలు, సహకారం అందిస్తానని చాగంటి కోటేశ్వరరావు తెలిపారు. అనంతరం సీఎం చంద్రబాబుతో సలహాదారు చాగంటి భేటీ అయ్యారు. వీరి భేటీలో భారతీయ కుటుంబ వ్యవస్థ గొప్పతనాన్ని నేటితరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని చంద్రబాబు తెలిపారు. మంచి చదువు, ఉద్యోగం, భవిష్యత్ తో పాటు నైతిక విలువలు కూడా అవసరమని, అప్పుడే మంచి సమాజం ఆవిష్కృతం అవుతుందన్నారు. ఆ దిశగా అందరూ కృషి చేయాలన్నారు. విద్యార్థులు, యువతలో నైతిక విలువలు పెంచేందుకు ప్రయత్నించాలని సీఎం చంద్రబాబు చాగంటికి సూచించారు. నైతిక విలువలు పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని చాగంటిని కోరారు. స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీల్లో ప్రవచనాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యువతలో మంచిని పెంచే ప్రయత్నం చేయొచ్చని చంద్రబాబు ఆయనకు తెలిపారు. ప్రపంచంలో మరే దేశానికి లేని ఉన్నతమైన సంస్కృతి, సాంప్రదాయాలు మన సొంతం అని, వాటిని ఈ తరానికి, భవిష్యత్ తరాలకు అందించాలని అన్నారు. మహిళలను గౌరవించడం, పెద్దలు, తల్లితండ్రుల మాటలకు విలువ ఇవ్వడం వంటివి యువతకు నేర్పించాలన్నారు. మారుతున్న కాలంలో అనేక అంశాలు విద్యార్థులు, యువతపై దుష్ప్రభావం చూపుతున్నాయని నైతిక విలువల పతనానికి ఇవి కారణం అవుతున్నాయని అన్నారు. సుమతీ-వేమన శతకాలు, నీతి కథలు, మంచి మాటలు, ప్రత్యేక క్లాసుల ద్వారా విద్యార్థులు, యువతలో విలువలు పెంచేందుకు ప్రయత్నం చేస్తామని, విద్యాశాఖలో చేపట్టే కార్యక్రమాలపై ఇప్పటికే మంత్రి లోకేష్‌తో చర్చించానని చాగంటి కోటేశ్వరావు తెలిపారు.

## సీబీఐ విచారణ

హామీలతో మొదలుపెట్టి ఒక్కో అంశంలో ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తున్న షర్మిల.. ఇవాళ సీఎం చంద్రబాబుకు మరో అంశంపై లేఖ రాశారు. ఇందులో జగన్ చేసుకున్న సౌర విద్యుత్ ఒప్పందం రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. అదానీతో జగన్ మోహన్ రెడ్డి చేసుకున్న విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందం తక్షణం రద్దు చేయాలని లేఖలో చంద్రబాబును షర్మిల కోరారు. అక్రమ డీల్ తో 25 ఏళ్ల పాటు ఆంధ్ర రాష్ట్ర ప్రజలపై పడే భారం రూ.1.50 లక్షల కోట్లు కాబట్టి వెంటనే ఈ డీల్ రద్దు చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందంలో గౌతమ్ అదానీ నుంచి రూ.1750 కోట్ల ముడుపులు అందుకున్న జగన్ పై ప్రభుత్వం సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కూడా కోరారు. విద్యుత్ కొనుగోళ్ల విషయంలో లంచాలు తీసుకున్నట్లు ఇప్పటికే అమెరికాకు చెందిన దర్యాప్తు సంస్థలు నిరూపించాయని, స్కీంల కోసం స్కాంలకు పాల్పడ్డట్లు ఆధారాలు సైతం చూపించాయని షర్మిల తెలిపారు. అదానీకి చెందిన గ్రీన్ ఎనర్జీ కంపెనీతో 2021లో గత వైసీపీ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం ద్వారా స్వయంగా అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆండ్ కో కి రూ.1750కోట్లు నేరుగా లంచాలు ముట్టినట్లు అమెరికా కోర్ట్ లో తీవ్ర అభియోగాలు మోపారని గుర్తుచేశారు. దిగ్గజ వ్యాపారవేత్తగా అదానీ మన దేశం పరువు ప్రపంచం ముంగిట తీస్తే,మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అంధ్ర రాష్ట్ర పరువును తీశారని షర్మిల ఆరోపించారు. తెలుగు ప్రజల మనోభావాలను దెబ్బ తీశారన్నారు. లంచాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని, రాష్ట్రాన్ని ఆర్థికంగా మరింత నష్టాల్లోకి నెట్టారని తెలిపారు. అదానీ, జగన్ మోహన్ రెడ్డి మధ్య జరిగిన వ్యాపార లావాదేవిలు మొత్తం రాష్ట్రంలో ఉన్న సహజ వనరులను దోచుకొనే భారీ కుంభకోణంగా ఏపీసీసీ భావిస్తోందన్నారు. అదానీతో ఒప్పందం ప్రకారం సౌర విద్యుత్ అంత్యంత చౌక అని, విద్యుత్ కొనుగోళ్లలో వైసీపీ ప్రభుత్వం సాధించిన విజయంగా గొప్పలు చెప్పుకున్నారని షర్మిల ఆరోపించారు. కానీ అదానీ దగ్గర నుంచి గుజరాత్ రాష్ట్రం యూనిట్ ధర రూ.1.99పైసలకు కొంటుంటే, ఏపీ మాత్రం యూనిట్ ధర రూ.2.49పైసలుగా అగ్రిమెంట్ చేసుకున్నారని ఆరోపించారు. గుజరాత్ కంటే 50పైసలు ఎక్కువ పెట్టి కొన్నారని, ఈ ఒప్పందం సమయంలో విద్యుత్ సరఫరాకు అదనపు ఛార్జీల భారం ఉండదని చెప్పారని గుర్తుచేశారు.కానీ ట్రాన్స్మిషన్ ఛార్జీలతో పాటూ అదానీ పవర్ రాష్ట్రానికి చేరే సరికి ఇతర ఛార్జీలు కలుపుకొని యూనిట్ ధర 5 రూపాయల కంటే ఎక్కువగా పడుతుందన్నారు. ఎక్కువ రేటు పెట్టి సోలార్ పవర్ కొన్నందుకు గాను 25ఏళ్లకు రాష్ట్ర ప్రజలపై పడే భారం అక్షరాల లక్ష కోట్లన్నారు. ట్రాన్స్మిషన్ చార్జీల భారం అదనంగా మరో 50వేల కోట్లన్నారు. అంటే అదానీతో జగన్ రూ.1750కోట్ల లంచాలకు ఆశపడి చేసుకున్న ఒప్పందానికి రాష్ట్రం నెత్తిన పడే భారం రూ.1.50లక్షల కోట్లన్నారు. ఇదంతా అదానీకి దోచిపెట్టే కుట్ర కాకపోతే మరేంటన్నారు. ఈ లక్షా 50వేల కోట్ల రూపాయల దోపిడిలో జగన్ కు ముట్టే వాటాలు ఎంతో తేలాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే సర్దుబాటు ఛార్జీల పేరుతో రాష్ట్ర ప్రజల నెత్తిన రూ.17వేల కోట్ల భారం మోపారని, దీనికి అదనంగా అదానీతో చేసుకున్న అక్రమ ఒప్పందాలకు ప్రతి ఏటా రూ.5వేల కోట్ల భారం పడనుందని తెలిపారు. అదానీతో చేసుకున్న విద్యుత్ కొనుగోళ్ల ఒప్పందాలు మొత్తం సీఎంవో నుంచే నడిచాయని, ఈ విషయాన్ని స్వయంగా అప్పటి విద్యుత్ శాఖ మంత్రి ఒప్పుకున్నారన్నారు.

## శక్తివంతమైన చర్యలు

జరుగుతున్న హింసపై అవగాహన పెంచడం,హింసకు నిరసన తెలపడం, మహిళల రక్షణ కోసం శక్తివంతమైన చర్యలు తీసుకోవడం పై ఈ అవగాహన ర్యాలీ మరియు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రజలు, యువత, విద్యావంతులైన వారు మహిళలకు మద్దతు ఇస్తూ, సమాజంలో మార్పులు తీసుకురావాలని అన్నారు. మహిళలపై హింస నివారణకు అందరూ కలసి పనిచేయడం అత్యంత అవసరమని అన్నారు.

## సభ్యత్వ నమోదులో టీడీపీ రికార్డ్

జిల్లా, నియోజకవర్గ స్థాయిలో ముందు వరసలో నిలచిన వారిని మంత్రి లోకేష్ నేరుగా ఫోన్ చేసి స్వయంగా అభినందిస్తున్నారు. దీంతో శాసనసభ్యులు, రాష్ట్రస్థాయి నేతలతో పాటు ద్వితీయ శ్రేణి నాయకత్వం కూడా ఉత్సాహంగా పనిచేస్తున్నారు. 100 రూపాయల సభ్యత్వంతో గతంలో రెండు లక్షల ఉన్న ప్రమాద బీమా ను ప్రస్తుతం ఐదు లక్షలకు పెంచారు. రిఫరల్ సిస్టంలో కష్టపడిన కార్యకర్తను నేరుగా గుర్తించే విధానం అమల్లోకి తేవడంతో క్యాడర్ ఉత్సాహంగా పనిచేస్తోంది. తాజా విధానంలో బూత్ స్థాయిలో కూడా కార్యకర్తలు చేసిన ప్రతిపని కేంద్ర కార్యాలయంలో నిక్షిప్తమవుతుంది. ఏదేని పదవులకు అభ్యర్థులను ఎంపికచేసే సమయంలో సిఫారసులతో పనిలేకుండా నేరుగా గుర్తించి పదవులిచ్చే విధానం అమల్లోకి తెచ్చారు. ఇటీవల విడుదల చేసిన నామినేటెడ్ పదవుల జాబితానే ఇందుకు నిదర్శనం. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం రాజంపేట నియోజకవర్గం 93,299 సభ్యత్వాలతో అగ్రస్థానంలో నిలిచింది. ఆ తర్వాత కుప్పం 82,176, కళ్యాణదుర్గం 77,720, పాలకొల్లు 72,720, మంగళగిరి 65,899 సభ్యత్వాలతో ముందు వరసలో ఉన్నాయి. ఇదిలాఉండగా చాలాకాలం తర్వాత తెలంగాణలో సైతం ఈసారి సభ్యత్వ నమోదు పుంజుకోవడం శుభ పరిణామం. మంత్రి లోకేష్ నేతృత్వంలో కష్టపడిన కార్యకర్తను నేరుగా గుర్తించి గౌరవిస్తున్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా యువనేత లోకేష్ బాధ్యతలు చేపట్టాక సరికొత్త పంథాలో ముందుకు నడిపిస్తున్నారు. ప్రతిపక్షంలో ఉండగా చితికిపోయిన కార్యకర్తలకు బాసటగా నిలిచేందుకు పార్టీ కేంద్ర కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసారు. గత అయిదేళ్లలో రూ.135 కోట్లకు పైగా పార్టీ కేడర్ కు సాయం అందించారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కేడర్ ను అక్రమ కేసుల నుంచి కాపాడుకునేందుకు కేంద్ర కార్యాలయంలో న్యాయ విభాగాన్ని ఏర్పాటు చేసారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో సభ్యత్వ నమోదుతో పాటు కష్టపడిన కార్యకర్తను గుర్తించడం తెలుగుదేశం పార్టీ చరిత్రలో సువర్ణాధ్యాయం. చరిత్ర సృష్టించిన టీడీపీ. కేవలం 29 రోజుల్లో 50 లక్షల మంది సభ్యత్వం నమోదు చేసుకోవడం అనేది భారతదేశంలోనే సరికొత్త రికార్డ్‌గా చెప్పవచ్చు. ఇది సాధించడంలో పార్టీ జనరల్ సెక్రటరీ నారా లోకేష్ కీలకపాత్ర పోషించారు. కార్యకర్తలకు మరియు పార్టీ నాయకులకు మంచి అనుబంధం ఏర్పడేలా ఆయన కృషిచేశారు. 2014 లో నారా లోకేష్ కార్యకర్తల కోసం లైఫ్ ఇన్స్యూరెన్స్ ను ప్రవేశపెట్టి.. భారతదేశంలో ఈ విధమైన కార్యక్రమం చేపట్టిన మొట్టమొదటి పార్టీగా టీడీపీ నిలిచేలా చేసారు. గ్రామ స్థాయి కార్యకర్తలు మొదలుకొని ప్రతి ఒక్క కార్యకర్త సభ్యత్వం తీసుకొనేలా జాగ్రత్తలు తీసుకుని.. టీడీపీ అంతర్గతంగా ఎంత బలోపేతంగా ఉంది అనే విషయాన్ని అందరికీ అర్థమయ్యేలా చేశారు. కార్యకర్తలకు టీడీపీ పార్టీ మీద ఉన్న నమ్మకాన్ని ఈ మైలురాయి మరోసారి గుర్తుచేసింది. దాదాపుగా కోటి పైన సభ్యత్వాలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని టీడీపీ పార్టీ నమ్మకం వ్యక్తం చేస్తూ.. మరో రికార్డుకు సిద్ధమవుతోంది.

## అండగా నిలబడాలి

నాయకుడు ముసిని బాబూరావు,కుడుపూడి పార్థసారథి, డాక్టర్ ప్రియాంక ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవిరామ్ కిరణ్ గోరంట్ల, శెట్టిబలిజ సంఘం నాయకులు సానబోయిన రామారావ సుశీల తదితరులు హాజరయ్యారు.రెడ్డి సుబ్రహ్మణ్యం, చెల్లుబోయిన వేణు మాట్లాడుతూ ఎవరూ ఏ రాజకీయ పార్టీ లో ఉన్నా శెట్టిబలిజ సంఘీయులకు అండగా నిలబడాలన్నారు. సంఘాలు వేరు.. రాజకీయ పార్టీలు వేరన్న విషయాన్ని అందరు గ్రహించాలన్నారు. సంఘం గొప్పతనాన్ని గుర్తించి ఎప్పుడు ఎటువంటి పిలుపు నిచ్చినా తప్పనిసరిగా హాజరు కావాలని పిలుపునిచ్చారు. సంఘీయులు అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకునేలా సహకరించాలన్నారు.ప్రతీ ఏటా ఇలా అందర్నీ పిలిచి కార్తీక వనసమారాధన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.కుడుపూడి సత్తిబాబు సమర్థత, నాయకత్వ లక్షణాల వలన శెట్టిబలిజ వెల్ఫేర్ న కార్పొరేషన్ చైర్మన్ పదవి వచ్చిందన్నారు.కుడుపూడి సత్తిబాబుతో పాటు ముసిని బాబురావులకు సత్కారం చేసారు.అనంతరం పలుపోటీల్లో గెలుపొందిన మహిళలు, చిన్నారులకు బహుమతీ ప్రదానం చేసారు.కార్యక్రమంలో శెట్టిబలిజ సంఘం నాయకులు ముసిని శ్రీను,ధారా అన్నవరం,గెద్దాడ వెంకట కృష్ణ,గుత్తుల వెంకటేశ్వర రావు,పితాని శ్రీను,వరిగెల నారాయణరావు, పితాని వెంకటేశ్వర్లు,పలివెల రాంబాబు, వీరబోయిన వెంకటేష్,టీడీపీ నాయకులు మత్సేటి ప్రసాద్, బొప్పన నాగేశ్వరరావు తతదితరులు పాల్గొన్నారు.

## పవన్‌కుఢిల్లీ పిలుపు

ఉన్న పవన్ తాజా ఢిల్లీ పర్యటన ఆసక్తి కరంగా మారుతోంది. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల్లో పవన్ ప్రభావం పైన పెద్ద ఎత్తున చర్చ జరిగింది. మహారాష్ట్రలో బీజేపీ కూటమి ఏకపక్ష విజయం సాధించింది. ఈ ఫలితాల తరువాత బీజేపీ ముఖ్య నేతల సూచన మేరకు పవన్ హస్తిన బాట పట్టారు. పవన్ కు కీలక బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర నూతన సీఎం ప్రమాణ స్వీకారానికి పవన్ హాజరు కానున్నారు. బీజేపీ నేతలతో మంత్రాంగం ఉప ముఖ్యమంత్రి..జనసేనాని పవన్ ఢిల్లీ పర్యటన రాజకీయంగా కీలకంగా మారింది. బీజేపీ ముఖ్య నేతలతో పవన్ సమావేశం కానున్నారు. పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైన వేళ బీజేపీ ముఖ్యుల సూచన మేరకు ఢిల్లీ పర్యటన ఖరారైనట్లు తెలుస్తోంది. ఈ పర్యటనలో బీజేపీ నేతలతో పవన్ చర్చలు రాజకీయంగా కీలకంగా కనిపిస్తున్నాయి. తాజాగా మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ కూటమి అభ్యర్థులకు మద్దతుగా పవన్ ప్రచారం చేసారు. పవన్ ప్రచారం చేసిన షోలాపూర్, పూణే, లాతూర్, బల్లార్ పూర్, కసబపేట్, దేగులూర్, భోకర్ లాంటి చోట్ల అధిక స్థానంలో బిజెపి కూటమి గెలుపొందింది. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల వేళ పవన్ అంశం ప్రత్యేకంగా చర్చకు వచ్చింది. పవన్ కు బాధ్యతలు ఇప్పుడు బీజేపీ జమిలి ఎన్నికల దిశగా కసరత్తు చేస్తోంది. దీంతో, పవన్ సేవలను దేశ వ్యాప్తంగా వినియోగించుకోవాలనే ఆలోచనలో ఉన్నట్లుగా తెలుస్తోంది. త్వరలో ఢిల్లీ, బీహార్ ఎన్నికలు జరగనున్నాయి. అదే విధంగా దక్షిణాదిన పవన్ మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. కొద్ది రోజుల క్రితం సనాతన ధర్మం గురించి ప్రస్తావించటం ద్వారా పవన్ గురించి పలు రాష్ట్రాల్లో ఆసక్తి కర చర్చ కొనసాగింది. తమిళనాడులో ఎంతో కాలంగా సీట్లు పెంచుకునేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తోంది. అక్కడ అన్నామలై బీజేపీ కోసం శ్రమించినా..తాజా పార్లమెంట్ ఎన్నికల్లో ఫలితం దక్కలేదు. దీంతో, పవన్ కు దక్షిణాది రాష్ట్రాల్లో ఎన్డీఏ బలం పెంచేలా కీలక బాధ్యతలు అప్పగిస్తారని ఢిల్లీ బీజేపీ నేతల్లో ప్రచారం జరుగుతోంది. ఎన్డీఏలో కీలకంగా ఇక, పవన్ కల్యాణ్ రేపు (మంగళవారం) ముంబాయి చేరుకోనున్నారు. మహారాష్ట్రలో అనూహ్య విజయం సాధించి న బీజేపీ కూటమి కొత్త ప్రభుత్వం రేపు కొలువు తీరనుంది. ఎన్డీఏ భాగస్వామి గా పవన్ మహారాష్ట్ర నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి హాజరు కానున్నారు. మహారాష్ట్ర లో కొత్త సీఎం ఖరారు పైన ఢిల్లీలో చర్చలు జరుగుతున్నాయి. ఇప్పటికే ఫడ్నవీస్, షిండే, అజిత్ పవార్ ఢిల్లీలో మకాం వేసారు. ఈ సాయంత్రానికి మహారాష్ట్ర నూతన సీఎం గా ఫడ్నవీస్ పేరు ఖరారు చేసే అవకాశం కనిపిస్తోంది. ఇక, త్వరలో ఎన్డీఏలో పవన్ కు కీలక బాధ్యతలు ఖాయమని ప్రచారం సాగుతున్న వేళ.. ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది ఆసక్తి కరంగా మారుతోంది.

## చట్ట పరిధిలో పరిష్కరించాలి

కార్యక్రమానికి 29 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు,కొట్లాట కేసులు, దొంగతనం కేసులు ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించడమైనది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి (లా అండ్ ఆర్డర్) అల్లూరి వెంకట సుబ్బరాజు,అడిషనల్ ఎస్పీ (ఎడ్మిన్)ఎన్.బి.ఎం.మురళీకృష్ణ, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

మంగళవారం / నవంబర్/26/2024




www.viswamvoice.com

### అనుమతులు లేని ఇళ్ల నిర్మాణాలతో

## ప్రభుత్వానికి భారీగా గండి

**అనుమతులు లేకుండా భారీ అంతస్తులు... శోద్యం చూస్తున్న అధికారులు**



**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్ :** కోరుకొండ మేజర్ పంచాయతీలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ ఇళ్ల నిర్మాణం జోరుగా సాగడంతో ప్రభుత్వానికి లక్షలాది రూపాయల ఆదాయానికి భారీగా గండి పడుతుంది. కోరుకొండ మండలంలో ఎటువంటి ఇళ్ల నిర్మాణాలు జరగాలన్న రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(రూడా) అనుమతులు తప్పనిసరి. అయితే గత కొన్ని నెలల నుండి రుడా అనుమతులు గాని, సంబంధిత పంచాయతీ అధికారులకు గానీ తెలియజేయకుండా నిబంధనలు విరుద్ధంగా అక్రమ భవననిర్మాణం జోరుగా సాగుతుంది. కొద్దిమంది అక్రమభవన నిర్మాణదారులు పంచాయతీ అధికారుల సైతం నిర్లక్ష్యం చేస్తూ పలుకుబడి గల ప్రజాప్రతినిధుల పేర్లు చెప్పడంతో సంబంధిత అధికారులు తోక ముడుస్తున్నారన్న ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. దీంతో ప్రభుత్వానికి లక్షలాది రూపాయల ఆదానికి భారీగా గండి పడుతుంది. అక్రమ నిర్మాణాలపై అధికారులు మీనమేషాలు లెక్కపెట్టడంతో దీనిని ఆసరాగా చేసుకొని మరింతమంది అక్రమ నిర్మాణాలు సాగిస్తూ ప్రజల రాకపోకలకు పెద్ద ఎత్తున అడ్డంకులు సృష్టిస్తున్నారు. మరోవైపు గ్రామ,మండల స్థాయిలో సంబంధిత పంచాయతీ అధికారుల పర్యవేక్షణ లోపం కొట్టొచ్చునా కనిపిస్తుందని పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రుడా,సచివాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి అక్రమ కట్టడాలతో పాటు అక్రమ లేఔట్ ల పైన కఠిన చర్యలు తీసుకోవాలని తద్వారా ప్రభుత్వానికి ఆదాయం తీసుకువచ్చి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరుతున్నారు. సోమవారం కొంతమంది అక్రమ భవన నిర్మాణదారులకు సంబంధిత అధికారులు నోటీసులు జారీ చేస్తారు.

### లక్షదీపోత్సవంలో ఆదిత్య డిగ్రీ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్,

## యూత్ రెడ్క్రాస్ వాలంటీర్లు సేవలు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** గౌతమీ ఘాట్ వాకర్స్ అండ్ యోగా అసోసియేషన్ అధ్యక్షులు కీర్తిబాబ్జి,కార్యదర్శి జి.విజయ్ కిరణ్, కోశాధికారి వై.నాగేశ్వర రావుల అభ్యర్ధన మేరకు ఆదిత్య డిగ్రీ మహిళా కళాశాలకు చెందిన 75 మంది ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్క్రాస్ వాలంటీర్లు లక్ష దీపోత్సవంలో పాల్గొన్నారు. వాలంటీర్లు నూనెతో మట్టితో దయాలను ఏర్పాటు చేసి, ఘాట్ను మొత్తం రంగోలీలతో అలంకరించారు.ఈ కార్యక్రమం లో డా.జి.వి.ఎస్.నాగేశ్వరరావు, డా.బి.హెచ్.వి. రమాదేవి, కె.మహేశ్వరి,పోలుకొండ సాయి పాల్గొన్నారు.

## తప్పుడు ఆరోపణలు చేస్తే సహించను

**వారిపై సివిల్,క్రిమినల్ కేసులు ఉంటాయి**

**పిల్లి సూర్యప్రకాష్కి లీగల్ నోటీస్ పంపించాం మంత్రి సుభాష్**

**కౌంటర్ ఇచ్చామన్న వైసీపీ శ్రేణులు**





**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :** స్వార్ధ రాజకీయ నాయకులు కావాలని అమాయక ప్రజలను రెచ్చగొట్టే విధంగాప్రవర్తిస్తు న్నారని, అందులో భాగంగానే రామచంద్రపురం లోని భూ సమ స్యల్లో కావాలని నా పేరు వాడు తున్నారని, ఎందుకంటే నా మీద ఆరోపణలు చేస్తే వాళ్ల భూ సమస్యలు తొందరగా తీరుతాయని మంత్రి పై ఆరోపణలు చేయండి వెంటనే మీ మీ సమస్య పరిష్కారం అవుతుందని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు అని మంత్రి ఒక ప్రకటనలో తెలిపారు.అయితే ఆ ల్యాండ్ కి నాకు ఎలాంటి సంబంధం లేదని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చెప్పారు. ఇదేవిధంగా గతంలో వైసిపి నాయకులు పిల్లి. సూర్య ప్రకాష్ కూడా నాపై నిరాఆధారిత,తప్పుడు ఆరోపణలు చేసినందుకు లీగల్ గా నోటీసులు పంపడం జరిగిందని,ఆ నోటీసులకు సమాధానం చెప్పకపోగా ఎలాంటి ఆధారాలు చూపలేకపోయారని అన్నారు.కాబట్టి ఎవరైనా తప్పుడు ఆరోపణ చేస్తే వారిపై సివిల్ మరి క్రిమినల్ చర్యలు తీసుకుంటాం అని వారం రోజుల్లో నాపై ఆరోపణ చేసిన వారు సరైన ఆధారాలతో రావాలని ఆయన సూచించారు. ఇది ఇలా ఉంటే వైసీపీ ఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాష్ మంత్రి సుభాష్ ఇచ్చిన నోటీస్ లపై వైసీపీ శ్రేణులు స్పందించి అందుకు దీటుగా మేము రిప్లై ఇచ్చాము అని,అందుకే మీరే మి లాయరుని అడిగి తెలుసుకోండని గాటుగానే మంత్రి సుభాష్ కి కౌంటర్ ఇవ్వడం జరిగిందని రామచంద్రపురం వైసీపీ శ్రేణులు అంటున్నారు.

### దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

## వన సమారాధన



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** ఘనంగా మన సమారాధన చేనేత కార్మికులు నిర్వహించారు. సోమవారం మండలంలోని పసలపూడిలో చేనేత కార్మికుల సంఘ సామాజిక భవనం వద్ద శ్రీ బసవేశ్వర దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సామూహిక వన సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు, యువతకు సాంస్కృతిక, ఆట పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు సంఘ నిర్వాహకులు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.

### అంచనాల కమిటీ

## చైర్మన్, ఎమ్మెల్యేకు సత్కారం



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్గా నియమితులైన ఎమ్మెల్యే జోగేశ్వరరావు కు పలు నేతలు సత్కారం చేశారు. మండలంలోని చెల్లూరు లో సోమవారం ఎమ్మెల్యే వేగుళ్ళ పర్యటించి ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు నూనె ఏసుబాబు, మోరంపూడి రాజకుమార్, మాజీ వైస్ ఎంపీపీ దేవు వెంకట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

### ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ విప్ గా నియమితులైన ముమ్మిడివరం శాసనసభ్యులు

## దాట్ల బుచ్చిబాబుకు ఘన సన్మానం



**మురమళ్ళ, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ విప్ గా నియమితులైన ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు)ను సోమవారం మురమళ్ల గ్రామంలోని తెలుగుదేశం పార్టీ ఆఫీసులో ముమ్మిడివరం నగర కమిషనర్ పి. రవివర్మ ఆధ్వర్యంలో నగర పంచాయతీ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవివర్మ మాట్లాడుతూ ప్రజా బలం కలిగిన సమర్ధుడు అయిన శాసనసభ్యులు బుచ్చిబాబుకు సమర్ధనీయమైన పదవిలో నియమించడం అందరికీ ఆనందదాయకమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు తాడి నరసింహారావు,, కాకినాడ స్మార్ట్ సిటీ సిడిఓ గడ్డం సాల్మన్ చక్రవర్తి, గడ్డం ఏసుదాసు,పిల్లి నాగరాజు గొల్లపల్లి గోపి, విల్ల వీరా స్వామి నాయుడు, బూరుగు కళ్యాణ్, నగర పంచాయతీ సిబ్బంది, మెప్మా సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొని శాసనసభ్యులు బుచ్చిబాబుకు అభినందనలు తెలిపారు.

### ఘనంగా వెలమ సంఘీయుల

## వన సమారాధన

**అధిక సంఖ్యలో వెలమ సంఘీయులు హాజరు**

**వెలమ సంఘీయులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం**

**ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం రూరల్ మండలం నామవరం రోడ్డులోని శాటిలైట్ సిటీ గ్రామ సమీపంలో ఉన్న గొర్రెల వీరసూర్య అప్పారావు తోటలో ఆదివారం వెలమ సంఘీయుల వన సమారాధన ఘనంగా జరిగింది. ఉదయం 9 గంటల నుంచి ఉసిరి చెట్టుకు పూజతో వన సమారాధన ప్రారంభమైంది. నగర తొలి మహిళా మేయర్ ఆదిరెడ్డి వీర రాఘవమ్మ తదితర మహిళలు పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ వెలమ సంఘీయులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.కాగా జిల్లా గౌరవ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, నగర గౌరవ అధ్యక్షులు చల్లా శంకరరావు, యువత గౌరవ అధ్యక్షులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే, నగర అధ్యక్షులు కిలపర్తి శ్రీనివాస్, వెలమ సంఘం పెద్దలు చలుమూరి శ్రీను, అల్లు బాబీ, కోళ్ల బాబు, గంటా ఉమా, సప్పా వెంకట రమణ, వెలమ యువత అధ్యక్షులు కొల్లి బుజ్జి తదితరుల పర్యవేక్షణలో వెలమ సంక్షేమ సంఘం వెలమ యువత, వెలమ ఉద్యోగ సంక్షేమ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వన సమారాధన జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి సుమారు 35 వేల వెలమ సంఘీయులు ఈ వన సమారాధనకు హాజరయ్యారు.పరుగు పందాలు, లెమన్ అండ్ స్పూన్, డాన్స్ బేబీ డాన్స్, మ్యూజికల్ చైర్స్, మ్యాజిక్ షో, హౌసీ తదితర ఆటల పోటీలతో ఎంతో సరదాగా జరిగింది. డాన్స్ బేబీ ఉత్సాహం గా జరిగింది.అలాగే వెలమ సంక్షేమ సంఘం ఉచిత వివాహ వేదిక కూడా నిర్వహించారు. కాగా వెలమ సంఘీయులు కోసం ఆయా ప్రాంతాల నుంచి ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు.

### ఉప్పలపాటి జానకియమ్మ అన్నదాన సత్రం

## వన సమారాధనకు హాజరైన ఎమ్మెల్యే బండారు

**విద్యార్థులకు నగదు బహుమతి,వృద్ధులకు దుప్పట్లు అందజేత**



**రావులపాలెం, విశ్వం వాయిస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామంలో ఉన్న ఉప్పలపాటి జానకియమ్మ అన్నదాన సత్రం కార్తీక వన సమారాధనకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్రంలో పూజలు నిర్వహించి,వన భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం సత్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నగదు బహుమతులను,పుస్తకాలను విద్యార్థులకు,అలాగే వృద్ధులకు దుప్పట్లను సత్యానందరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్కంఠ భరితంగా టిటి పోటీలు

**గౌతమి టేబుల్ టెన్నిస్ అకాడమీలో జిల్లా టేబుల్ టెన్నిస్ జట్ల ఎంపిక పోటీలు**




**రాజమహేంద్ర వరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా టేబుల్ టెన్నిస్ జట్ల ఎంపిక పోటీలు స్థానిక టౌన్ హాల్ ఎదురుగా గల రాజమండ్రి గౌతమి టేబుల్ టెన్నిస్ అకాడమీ నందు నిర్వహించ బడ్డాయి.ఈ పోటీలలో జిల్లాలోని వివిధ కేంద్రాలైన రాజమహేంద్రవరం, దేవరపల్లి , అనపర్తి ,కొవ్వూరు కు చెందిన అనేకమంది క్రీడాకారులు పాల్గొన్నారు.ఈ పోటీలను తూర్పుగోదావరి టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు జే వి వి అప్పారెడ్డి ,సీనియర్ టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడు పత్రి సారంగధరరావు పోటీలను ప్రారంభించారు.అనంతరం జరిగిన పోటీల్లో క్రీడాకారులు హొరాహొరీగా తలపడ్డారు. ఈ పోటీలలో పురుషుల జట్టుగా టీ ప్రభాత్ సాయి ,బూర వినయ్ సాయి జోషిత్ ,మిరియాల చిట్టిబాబు ,ఎస్ సూర్యప్రకాష్ , లోహిత్ సూర్య ఎంపికయ్యారు. మహిళల జట్టులో గిడుతూరి సిరి పావని ,పత్రి శ్రీలక్ష్మి , యండమూరి వైష్ణవి సూర్య , చార్వి ఫల్గున్ ,గిడుతూరి తాన్యశ్రీ ఎంపికయ్యారు. అండర్ 15 బాలుర విభాగంలో ఎస్ లోహిత్ సూర్య ఎస్ మోహిత్ శ్రీ కపిష్ , దేగల నిహాంత్ సాయి కిషోర్ , డి దయా కుమార్ ఎంపికయ్యారు. అండర్ 15 బాలికల విభాగంలో గిడుతూరి తాన్యశ్రీ , కే. శరణ్య రెడ్డి , అడబాల శివాని , కే. కావ్య ఎంపికయ్యారు. ఈ క్రీడాకారులందరూ డిసెంబర్ 20 నుండి 22 వరకు కాకినాడలో జరగబోయే అంతర్ జిల్లా స్టేట్ టేబుల్ టెన్నిస్ చాంపియన్షిప్ పోటీలలో తూర్పుగోదావరి జిల్లా తరఫున పాల్గొంటారని తూర్పుగోదావరి టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి వి. టి. వి. సుబ్బారావు తెలియజేశారు. ఈ పోటీలు అసోసియేషన్ కోశాధికారి కె సత్యనారాయణ (బీము)పి.వి.వి. సత్యనారాయణ రావు ,ఎన్. ఎస్. ఫల్గున్ ,వరద కిరణ్ ,అడబాల శ్రీకాంత్,పి ఈ టి బాపిరాజు ,ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ కోచ్ అమృత,కర్రీ వీరబాబు వీరబాబు పాల్గొనగా ,చరణ్ కార్తీక్ ,వెంకటేష్ పోటీలను నిర్వహించారు.

## రుడా పరిధిలో అభివృద్ధి నాప్రధాన లక్ష్యం

**మాస్టర్ ప్లాన్ రూపొందించడం..నగరం వేగంగా అభివృద్ధి చేస్తా.. ఉన్నత స్థానం ఉంటుంది**

**రుడా చైర్మన్ గా బొడ్డు వెంకట రమణచౌదరి భాధ్యతలు స్వీకరణ**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (రుడా) ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన రాజనగరం టిడిపి ఇన్చార్జ్ బొడ్డు వెంకట రమణచౌదరి.దివంగత బొడ్డు భాస్కర రామారావు అభిమానుల ఆధ్వర్యంలో రాజానగరం నుంచి భారీ ర్యాలీ ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్థానిక జే.ఎన్.రోడ్ లో ఉన్న చెరుకూరి కన్వెన్షన్ హాల్ లో అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వర రావు,అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు,కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ మాట్లాడుతూ రాజానగరం టీడీపీ శ్రేణుల వల్లే నాకు రుడా ఛైర్మన్ పదవి వచ్చిందని, రానున్న 40 ఏళ్లలో రాజమండ్రి అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రుడా మాస్టర్ ప్లాన్ రూపొందించడం నా ప్రధాన లక్ష్యమన్నారు.ఒకవైపు అభివృద్ధి కార్యకలాపాలు, మరోవైపు గత ఐదేళ్లలో రుడా అక్రమాలపై దృష్టి పెడతానన్నారు. రాజమండ్రి నగరం వేగంగా అభివృద్ధి చెందుతూ ఉన్నత స్థానంలోకి వెళ్ళాలని ఆకాక్షించారు. రానున్న గోదావరి పుష్కరాలకు కొత్త ప్రాజెక్టులు వస్తాయన్నారు.

## కల్వకొలను రవి జయంతి సందర్భంగా
# నిత్యావసర సరకులు పంపిణీ



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పితాని వారిపాలెం లో గల వోల్డేజ్ హెూమ్‌లో నిత్యావసర సరకులు పంపిణీ, వారు ఉండే నివాస గృహానికి కిటికీలకు 20,000 రూపాయలతో దోమల మెస్సులు వేయించుటకు రవి మిత్రులు సహాయం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమములో కల్వకొలను తాతాజీ లింగోలు పండు రవి మిత్రులు పాల్గోన డం జరిగింది.

## నాయి బ్రాహ్మణ డైరెక్టర్‌ని కలిసిన సంఘ పెద్దలు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** రామచంద్రపురం పట్టణ నాయి బ్రాహ్మణ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో రాజమండ్రిలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యానాపు ఏసు కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా భారతరత్న కర్పూరి ఠాగూర్ చిత్రపటానికి పూలదండ వేసి,ఆయన స్ఫూర్తిగా పనిచేయాలని నాయి బ్రాహ్మణ ఐక్యత కొరకు అభివృద్ధి కొరకు ఐక్యంగా పనిచేయాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కాజా జగన్నాధం, ఉపాధ్యక్షులు పెద్దపూడి శ్రీనివాస్,కార్యదర్శి బల్లిపాటి జానీ, సహకారదర్శి వదిపర్తిసతీష్,బిలకుర్తి సత్యనారాయణ, రాజమండ్రి హెడ్ మాస్టరు కేవీవీ సత్యనారాయణ పాల్గొనడం జరిగినది.






మంగళవారం 26/నవంబర్/2024
www.viswamvoice.com
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY


## నేడు నవంబర్ 26న
# భారత రాజ్యాంగ దినోత్సవం



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత రాజ్యాంగ పితా మహుడిగా పిలువబడే బి ఆర్ అంబేద్కర్ 14 ఏప్రిల్ 1891 6 డిసెంబర్ 1956 మరణించడం జరిగింది అనేది తెలిసిన విషయం. అయితే 125వ జయంతి సంవత్సరం సందర్భంగా ప్రభుత్వం మే 2015లో ఘనంగా చేయాలనీ నిర్ణయించి, అందులో భాగంగా ఏడాది పొడవునా ఉత్సవాల కోసం భారత ప్రధాన మంత్రి అధ్యక్షతన ప్రత్యేక కమిటీని ప్రకటించి నియమించడం జరిగింది. అంబేద్కర్ ఆలోచనలు ప్రజలలో వ్యాప్తి చేయడానికి వివిధ మంత్రిత్వ శాఖలు ఏడాది పొడవునా వివిధ కార్యక్రమాలు నిర్వహించబడేలా ఆదేశాలు జారిచేయడం జరిగింది. అప్పట్లో అ వేడుకల్లో భాగంగా అక్టోబర్ 2015లో ముంబైలోని ఇందూ మిల్స్ కాంపౌండ్స్‌లో ప్రధాని మోడీ అంబేద్కర్ స్మారకానికి శంకుస్థాపన చేస్తూ,నవంబర్ 26ని రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకుందామని, భారతదేశ చరిత్రలో అంబేద్కర్ పేరు స్థిరస్తాయి ఉండేలా ప్రకటించారు. అ రోజు నుండి ప్రభుత్వం అధికారికంగా నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవ వేడుకలను జరపాలని ప్రకటించింది. రాజ్యాంగ దినోత్సవం ప్రభుత్వ సెలవుదినం కాదు. భారత ప్రభుత్వంలోని వివిధ శాఖలు మొదటి రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకున్నాయి. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అన్ని ఓవర్సీస్ భారతీయ పాఠశాలలను నవంబర్ 26ని రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకోవాలని ఆదేశించింది. మరియు రాజ్యాంగాన్ని ఆ దేశంలోని స్థానిక భాషలోకి అనువదించాలని మరియు వివిధ అకాడమీలు,లైబ్రరీలు,ఇండాలజీ ఫ్యాకల్టీలకు పంపిణీ చేయాలని రాయబార కార్యాలయాలను ఆదేశించింది. భారత రాజ్యాంగాన్ని అరబిక్‌లోకి అనువదించే పని కూడా పూర్తయింది

# వన(కుల) భోజనాలతోనే సరి..!

**కనిపించని వన సమారాధన సంప్రదాయం - కుల బల ప్రదర్శనకు వేదికలుగా మారిన వైనం**
**వన సమారాధన - పాత రోజులు పోయాయి ప్రస్తుత కాలంలో కుల సమీకరణలు వేగవంతం**
**- ప్రజలు ఆలోచించాల్సిన సమయం**

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** కార్తీక మాసం వచ్చిందంటేనే అన్ని వర్గాలకు దాదాపు పండగ వచ్చినంత సందడి కనిపిస్తుంది. భక్తిప్రపత్తులతో శివునికి ప్రీతిపాత్రమైన ఈ మాసంలో కార్తీక పూజలు, వ్రతాలు చేస్తూ ముందుకు సాగుతుంటారు. కార్తీక మాసం సందడి దాదాపుగా అన్ని నగరాలు, పట్టణాలు,గ్రామాల్లో స్పష్టంగా కనిపిస్తుంది. ఉదయాన్నే కార్తీక దీపాలు వెలిగించడం, దీపోత్సవాలు చేయడం, దీపలక్ష్మికి పూజలు నిర్వహించడం, ఇవే కాకుండా ఆహార నియమాల్లోనూ విశేషమైన పద్ధతులను పాటించ డం వంటివి జరుగుతుంటాయి. వీటన్నింటికీ మించి కార్తీకమాసం వన భోజనాలకు ప్రసిద్ధి చెందిందనే చెప్పాలి. ఈ వన భోజనాలతో ప్రకృతితో సమన్వయం సాధించడంతోపాటు అందరితో కలిసి భోజనాలుచేయడం వంటి కార్యక్రమాలు జరుగుతుంటాయి. దీనివల్ల సమాజంలో సంబంధాలు భారీగా మెరుగుపడతాయని కూడా చెప్పుకోవచ్చు. కాని ఇదంతా పాతకాలపు ఆలోచనలా మారిపోయింది.

**బల ప్రదర్శనగా కుల (వన) భోజనాలు**

సమాజంలో వస్తున్న మార్పులు ఈ ఆచార వ్యవహారాల్లోనూ పెద్ద ఎత్తున ప్రభావం చూపుతూనే వున్నాయి. అయితే ఈ ప్రభావం గత కొద్ది సంవత్సరాల్లో స్పష్టంగా కనిపిస్తూనే వున్నా ఈ సారి మాత్రం ఈ మార్పు మరింత బలంగా,మరింత స్పష్టంగా బహిర్గతమైందనే చెప్పాలి. ఇంతకుముందు లేని స్థాయిలో ఈసారి వన భోజనాలు పేరుతో పెద్ద ఎత్తున కుల భోజనాలు సాగుతూనే వున్నాయి. గత కొద్ది వారాలుగా ఈ పరిణామాలు చోటు చేసుకుంటూనే వున్నా ఈ ఆదివారాన్ని మాత్రం కుల భోజనాలకు గట్టి ముహూర్తంగా నిర్ణయించుకున్నట్లు కనిపించింది. ఆదివారం దాదాపుగా మూడు నాలుగు కు పైగానే కుల భోజనాలు సాగాయి. వాస్తవానికి కొద్దికాలం క్రితం వరకు ఒకటి రెండు కులాలు మాత్రమే ఈ విధంగా వనభోజనాలు పేరుతో బలప్రదర్శనను నిర్వహిస్తూ వచ్చేవి. అయితే ఇప్పుడు ఆ పరిస్థితి మారిపోయి వారితోపాటు అదే స్థాయిలో పేరు రావాలంటే కుల భోజనాలే ఏకైక మార్గం అని భావించారో ఏమో గానీ ఈసారి మాత్రం ఒకటి రెండు కులాలు మినహా మిగిలిన అన్ని కులాలు ఎక్కడో ఒక చోట తమ స్తోమతకు తగ్గట్టు వన భోజనాలు పేరుతో కుల భోజనాలు నిర్వహించాయనే చెప్పాలి. అయితే వన భోజనం ప్రవేశపెట్టిన ఉద్దేశ్యం ఒక్కటైతే చివరకు అది బలప్రదర్శనకు వేదికగా మారడమే కాకుండా కేవలం ఆ కులానికి సంబంధించిన వారు ఒక చోట చేరి భోజనాలు చేసే పరిస్థితి మాత్రమే కనిపిస్తోంది. మొదటిలో మొదలైన ఆచారాలు, సంప్రదాయాలు పూర్తిగా కనుమరుగయ్యాయి. దాదాపుగా వన భోజనాల పేరుతో వనం కనిపించకపోయినా కులం మాత్రం కనిపించేలా ఈ భోజనాల కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయి. ఇక యధావిధిగా రాజకీయ నాయకులు ఈ కుల భోజనాలకు తమ వంతుగా



తోడ్పాటును అందిస్తూనే వస్తున్నారు. మిగిలిన వర్గాలను ఆకట్టుకునేందుకు పదవుల్లో వున్న వారు ఇతరుల కుల భోజనాలకు హాజరై వారి అభిమానాన్ని చూరగొనే ప్రయత్నం చేస్తున్నారు. ఆ విధంగా మొత్తం మీద అందరికీ సానుకూలంగాను,చాలా మందికి లాభదాయకంగాను ఉండటంతో ఈ కుల భోజనాలే ఇప్పుడు వనభోజనాలుగా ప్రచారంలోకి వచ్చేశాయి. ఇక కొన్ని కుల భోజనాల్లో తప్ప చాలా చోట్లా కార్తీకమాస ప్రాముఖ్యతను గానీ, విశిష్టతను గానీ గుర్తించిన దాఖలాలే కనపడవు. అంతకుమించి సాధారణంగా కార్తీక మాసంలో మాంసాహారాన్ని ముట్టరు, కానీ ఈ భోజనాల్లో మాత్రం మాంసాహారంలో మెనూనే విశేష ఆకర్షణగా నిలుస్తుంటుంది. దీంతో పాటు విస్తృతంగా మద్యపానం కూడా ఆమోదయోగ్యంగా మారిపోయినట్లు కనిపిస్తుంది. ఇక ఈ రెండూ వున్న చోట పేకాటరాయుళ్లు చెలరేగిపోవడం సర్వసాధారణంగా జరుగుతుంటుంది. అదే పరిస్థితి చాలా కుల భోజనాల్లో దర్శనమిస్తోంది కూడా. ఏది ఏమైనా ఆచార వ్యవహారాలు, సంప్రదాయం కనుమరుగైనా వనభోజనాల పేరుతో జరుగుతున్న కుల భోజనాలు మాత్రం విశేషంగా పెరుగుతున్న ప్రభావాన్ని మాత్రం సామాజిక వేత్తలు అంచనా వేయాల్సి వుంది.

## ఉచిత ఇసుక సక్రమంగా అమల జరగకపోతే
# జిల్లాలో నిరసన కార్యక్రమాలు చేపడతాం: కొండేటి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** 25.11.24. సోమవారం ఉదయం 11 గంటలకు అమలాపురంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ని కలసి వినతి పత్రం సమర్పించన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొండేటి చిట్టిబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని ఉచిత ఇసుక సక్రమంగా అమలు జరగటం లేదని, కొందరు రాత్రిళ్ళు ఇసుకను అక్రమంగా తరలించి అమ్ముకుంటున్నారని, దీనివలన సామాన్యులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, గతంలో మృత్యుకారులు సొసైటీలుగా ఏర్పడి ఇసుకను తీసుకుని జీవనోపాధి పొందేవారు. మృత్యుకార సొసైటీలకు అవకాశం కల్పించి ఇసుక అక్రమ రవాణాలను అరికట్టి ప్రజలకు ఉచిత ఇసుక పొందేలా చూడాలని లేనిచో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని తెలియజేశారు.

వారం రోజులలో ఈ సమస్యను ప్రభుత్వం పరిష్కరించ కుంటే కలెక్టర్ ఆఫీసు ముందు రిలే



దీక్షలు చేపడుతామని అన్నారు. గన్న వరం మండలంలో అక్రమ రవాణా జరుగుతున్న ఇసుక ర్యాంపులు పి.గన్నవరం, ఎల్ గన్నవరం, పెదపట్నం, కుందాల పల్లి, అప్పనపల్లి,పాసర్లపూడి, దొడ్డ వరం, అప్పనపల్లి, బాడీ లంక, పెరపట్నం లంక, పాసర్ల పూడి లంక, ఆదుర్రు, వాకల గరువు, శాన పెల్లిలంక, కొండకుదురు, బి దొడ్డవరం, పాసర్లపూడిలంక, గ్రామాల్లో రాత్రిపూట ఇసుక అక్రమంగా విచ్చలవిడిగా తరలిస్తున్నారని అక్రమ ఇసుక తరలింపు అరికట్టి ఉచిత ఇసుక ప్రజలకు అందేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరి శ్రీనివాస్, అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి, నియోజకవర్గ ఇన్చార్జ్ అయితాబత్తుల సుభాషిని, పిసిసి డెలిగేట్ మాచవరం శివన్నారాయణ, సీనియర్ నాయకు లు ముషిణి రామకృష్ణరావు, బొంతు రాజేంద్రప్రసాద్, కొండేటి వెంకటేశ్వర రావు, అయితా బత్తుల కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం దిశగా కూటమి ప్రభుత్వం

**అవినీతిలో జగన్మోహన్‌రెడ్డి పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగడం రాష్ట్ర ప్రజలను దిగ్భ్రాంతికి గురి చేస్తోంది**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రజలు ఆశలు, ఆలోచనలుకు అనుగుణంగా తెలుగుదేశం పార్టీ,జనసేన, బిజెపి(ఎన్డీఏ కూటమి) ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలు చేరువ చేసే దిశగా ముందడుగు వేస్తోంది. డిసెంబర్ 2 నుండి 28 వరుకు కొత్త రేషన్ కార్డులు మంజూరుతో పాటు కొత్తగా అర్హులైన వారికి పెన్షన్ అందించడానికి ప్రభుత్వం దరఖాస్తులు కోరుతుంది. ఫీజు రీయంబర్స్మెంట్ కి సంబంధించి ఇంజనీరింగ్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటీఐ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ నేరుగా ఆయా కాలేజీలు ఖాతాలోనే ప్రభుత్వం జమ చేయనుంది. ఇప్పటికే ప్రక్రియ ప్రారంభించింది. గ్రామ,వార్డు సచివాలయాల్లో ఫీజు రీయంబర్స్మెంట్ దరఖాస్తు ప్రక్రియ మొదలైంది అర్హులైన విద్యార్థులు రేషన్ కార్డు అందులోని కుటుంబ సభ్యుల ఆధార కార్డులు జిరాక్సు, తల్లి- విద్యార్థి పేరిట ఉన్న జాయింట్ అకౌంట్ పత్రాలను సమర్పించాలి దరఖాస్తు ఫారాన్ని పూర్తి చేయాలి. విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ ను అందిపుచ్చుకోవాలి. గత ప్రభుత్వ అవినీతి, అరాచకం కారణంగా అభివృద్ధి లో వెనుకబడిన రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ పేదల సంక్షేమం కోసం చంద్రబాబు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది. ఉచిత గ్యాస్ సిలిండర్లు పథకం అమలు చేస్తున్న ప్రభుత్వం, పెన్షన్ రూ.4000కు పెంచి అందిస్తోంది త్వరలోనే తల్లికి వందనం అందుబాటులోకి తేనుంది. అభివృద్ధి సంక్షేమంలో చంద్రబాబు ప్రపంచంలో నెంబర్ వన్ ముందుకు వెళ్తుంటే, అవినీతిలో జగన్మోహన్ రెడ్డి పేరు ప్రపంచ వ్యాప్తంగా మార్మోగడం రాష్ట్ర ప్రజలను దిగ్భ్రాంతికి గురి చేస్తోంది అని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు.

# పి.డి.ఎస్.యు 50 వసంతాల స్వర్ణోత్సవాలు

**- విప్లవ విద్యార్థి అమరవీరుల పోరాట స్ఫూర్తి సభ పోస్టర్ ఆవిష్కరణ**
**- రామచంద్రపురం కామ్రేడ్ చెలికాని రామారావు స్మారక భవనంలో వచ్చేనెల డిసెంబర్ 5న జరుగు ఉమ్మడి జిల్లా సభను జయప్రదం చేయండి**
**- పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కిరణ్‌కుమార్ పిలుపు**

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** విప్లవోద్యమాల వేగుచుక్క ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు 50 వసంతాల మేఘ గర్జన పోరాట స్ఫూర్తి సభ పోస్టర్స్ లను రామచంద్రపురం స్థానిక ఆల్ ఏపీ గవర్నమెంట్ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ హాల్లో పి.డి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. కిరణ్‌కుమార్, పీ.డి ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాను ప్రసాద్ అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.భీమశంకరం, పి.వై.ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.చిట్టిబాబు తదితరులు పి.డి.ఎస్యు 50 సంవత్సరాల చరిత్ర పుస్తకం మరియు పాటలు లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కిరణ్ కుమార్, సహాయ కార్యదర్శి బి.సిద్దు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాద దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా విముక్తి పోరాటాల ప్రభావంతో ఉస్మానియాలో పురుడు పోసుకున్న పిడిఎస్ యు(1974 అక్టోబర్ 12 నాటికి) 50 వసంతాల వేడుకలను ఘనంగా నిర్వహించాలని జాతీయ ఆర్గనైజింగ్ కమిటీ విద్యార్థి లోకానికి పిలుపు నిచ్చారు. 60 దశకంలో గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలు, శ్రీకాకుళ, నక్సల్ బరి పోరాటాల ప్రేరణతో ప్రగతిశీల విద్యార్థులు నూతన సమాజ స్థాపన కోసం విద్యార్థులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు. ఉస్మానియా అరుణ తార



కామ్రేడ్ జార్జి రెడ్డి,జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ తోపాటు అనేకమంది విద్యార్థి రత్నాలు తమ విలువైన ప్రాణాలను ప్రజల కోసం అర్పించారు. వారు అందించిన ఉద్యమాల స్ఫూర్తితో నేటికీ ప్రగతిశీల విద్యార్థులు సమసమాజ స్థాపన కోసం కృషి సాగిస్తున్నారు. భారతదేశంలో బ్రిటీష్ వారు ప్రవేశపెట్టిన మెకాలే విద్యా విధానమే నేటికీ కొనసాగుతుంది అని మోడీ ప్రకటించి అశాస్త్రీయమైన, హేతుబద్ధత లేని పుక్కిటి పురాణాలతో నిండి వున్న నూతన జాతీయ విద్యా విధానం తీసుకొచ్చారు. అందరికీ విద్య, అందరికీ ఉపాధి, శాస్త్రీయ విద్య లక్ష్యంగా,అందరికీ అందుబాటులో ఉండే విద్య కొరకు ఏర్పడిన పిడిఎస్ యు తమ లక్ష్యానికి అనుగుణంగా రాజీ లేని పోరాటాలను నిర్వహిస్తుంది. ఈ క్రమంలో డిసెంబర్ 5న విద్యార్థి అమరవీరుల పోరాట స్ఫూర్తి సభను జయప్రదం చేయాలని విద్యార్థులు యువకులు, మేధావులు, విద్యార్థి సంస్థల యాజమాన్యాలు, జర్నలిస్టులు, న్యాయవాదులు, టీచర్స్‌కు, ప్రజానీకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజారెడ్డి వీర, వెంకట్, చైతన్య తదితరులు పాల్గొన్నారు

# స్త్రీల హక్కుల పరిరక్షణ స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవ ప్రతిజ్ఞ

**డిఆర్‌డిఏ, పిడి డాక్టర్ వి.శివ శంకర్‌ప్రసాద్**




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** అమలాపురం నవంబర్ 25: మహిళల హక్కుల పట్ల అవగాహన ఎంతైనా అవసరమని డి ఆర్ డి ఏ పి డి డాక్టర్ వి శివ శంకర్ ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు స్త్రీల హక్కుల పరి రక్షణ స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర గ్రామీ ణాభివృద్ధి మంత్రిత్వపు శాఖ ఆధ్వర్యంలో జెండర్ హింసకు వ్యతిరేకంగా జాతీయ ప్రచా రాన్ని ఈనెల 25 నుండి డిసెంబర్ 23 వరకు నూతన చైతన్యంతో నిర్వహించాల న్నారు. ఐక్యరాజ్య సమితి ప్రతి ఏడు నవంబరు 25 న స్త్రీల హక్కుల పరి రక్షణ స్త్రీ



హింసా వ్యతిరేక దినంగా పాటించాలని తీర్మానిం చిందన్నారు. ఆ మేరకు నాలుగు వారాలు పాటు జెండర్ ఆధారిత హింసకు తావు లేకుండా బాల్య వివాహాలు కలిగే అనర్థాలు, మహిళా వివ క్షతతో భ్రూణ హత్యలు నిరోధంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాల ని సూచించారు. ఆధునిక సమాజంలో గృహ హింసలు, స్త్రీలపై అత్యాచారాలు లైంగిక వేధింపులు నిరోధానికి చేపట్టాల్సిన చర్యలు ఆత్మ నూన్యతా భావానికి లోనై స్త్రీలు ఆత్మహత్యలకు పాల్పడకుండా ధైర్యాన్ని నింపడం వంటి చైతన్య పరిచే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు వీటిన్నింటినీ అరికట్టే ప్రయత్నంలో 1999 డిసెం బరు 17 వ తేదీన ఐక్యరాజ్య సమితి ఒక తీర్మానాన్ని చేసి ప్రతి ఏడాది నవంబరు 25 న స్త్రీల హక్కుల పరిరక్షణ స్త్రీ హింసా వ్యతిరేక దినంగా పాటించాలని తీర్మానించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వి మదన్మోహన్రావు, మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి ఎం ఝాన్సీ రాణి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని పి జ్యోతిలక్ష్మి దేవి, మెప్మా పీడీ ప్రియం వద, జిల్లా పంచాయతీ అధికారి శాంత లక్ష్మి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి ఎస్ మధు సూదన్ వికాస జిల్లా మేనేజర్ జి రమేష్ అధికారులు పాల్గొన్నారు.



## కార్మికుల ధర్నాకు సిపిఎం మద్దతు

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలేశ్వరం, మండలంలోని చిన్నింపేట జీడి పిక్కల ఫ్యాక్టరీ అర్ధాంతరంగా మూసివేయడంతో రోడ్డున పడ్డ కార్మికులు గత తొమ్మిది రోజులుగా నిర్వహిస్తున్న ధర్నాకు సిపిఎం మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి పాకలపాటి సోమరాజు సోమవారం ధర్నా శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాక్టరీ మూసివేయడంతో సమీపాన 24 గ్రామాలకు చెందిన 409 మంది కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. గత తొమ్మిది రోజులుగా ఆందోళన నిర్వహిస్తున్న ప్రభుత్వానికి సేమ్ కుట్టినట్టైనా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఫ్యాక్టరీని తెరిపించి కార్మికులకు పని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళా కార్మికులు ఉన్నారు.



### ముద్రగడ పద్మనాభంని కలిసిన
## సి.రాయవరం వైసీపీ నాయకులు

**ఏలేశ్వరం, విశ్వ వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం, ఏలేశ్వరం మండలం సి.రాయవరం సర్పంచ్ గుమ్మలూరి జగదీశ్వరి నాగ వెంకటరమణ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు గుమ్మలూరి కనకయ్య,పొలం వెంకటేశ్వరరావు తదితరులు మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం,వారి తనయుడు గిరిబాబుని ఆయన నివాసం కిర్లంపూడిలో మర్యాదపూర్వకంగా కలిశారు. సి.రాయవరం గ్రామ ప్రజలతో గతంలో తనకున్న పరిచయాలను ఈ సందర్భంగా వారితో ముద్రగడ గుర్తు చేసుకున్నారు. గంటకు పైగా ముచ్చటించి పలు విషయాలు చర్చించారు.





### నేడు వజ్రకూటం
## శ్రీ వెంకటేశ్వరస్వామి దివ్య కళ్యాణం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం వజ్రకూటం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సర కార్తీక బహుళ ఏకాదశి మంగళవారం 26 న అత్యంత వైభవంగా నిర్వహించ నున్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్తలు కీర్తి సూర్యనారాయణ, సత్యవతి దంపతులతో "శ్రీ లక్ష్మీ సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం" జరిపించుటకు దైవజ్ఞులు నిశ్చయించారు. సోమవారం ఉదయం 8.30 గంటలకు పసుపు వాయి దంచుట, పందిరి రాట వేయుట, పంచామృతాలతో అభిషేకం, మంగళ స్నానాలు, పెండ్లి కుమారుని, పెండ్లి కుమార్తెను ముస్తాబు చేయుట వంటి కార్య క్రమాలను చేపట్టారు. ఇక మంగళవారం 26 న ఉదయం 7.30 గంటల నుండి పూర్ణకుంభంతో గ్రామోత్సవం, 8 గంటలకు హోమం, 9 గంటల నుండి శ్రీ స్వామి, అమ్మ వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు అన్న సమారాధన, సాయంత్రం 6 గంటలకు దీపాలంకరణ సేవ జరుపుతారు. 27 న బుధవారం రాత్రి 7 గంటలకు "శ్రీ పుష్పయాగం" నిర్వహిస్తారు. ఈ మహోన్నత కళ్యాణ కార్యక్రమానికి యావన్మంది భక్తులు విధిగా హాజరై, కళ్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలను స్వీకరించి స్వామి, అమ్మ వార్ల కృపకు పాత్రులు కావాలని పంచాయతీ సర్పంచ్ సకురు గుర్రాజు, వీర మల్లిక దంపతులు సోమవారం ఒక ప్రకటనలో కోరారు.

## డ్రైనేజీలు పూడిపోయి ఇళ్ళ ముందు పారుతున్న బురద నీరు

**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** ఐటీడీఏకు కూత వేటు దూరంలో దృశ్యం పట్టించుకోని పంచాయతీ అధికారులు చింతూరు నవంబర్ 25 ప్రభాత వార్త చింతూరు ఐటీడీఏ కార్యాలయానికి కూత వేటు దూరంలో, ప్రధాన రహదారి పక్కనే ఉన్న డ్రైనేజీ పూడిపోయి, డ్రైనేజీ నుంచి పోవాల్సిన నీళ్లు సమీపాన ఉన్న ఇళ్ల ముందు బురదమయంగా మారింది, దాంతో ఈగలు దోమలు ఆ ప్రాంతంలో స్వైర విహారం చేస్తూ దుర్గంధం వెదజల్లుతుంది. ఐటిడిఏతో పాటు తాసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం వివిధ ప్రభుత్వ కార్యాలయాన్ని ఆ మార్గంలోనే ఉన్నాయి. అధికారులంతా అ మార్గంలో నిత్యం ప్రయాణం చేస్తూనే ఉంటారు. కానీ ఏళ్ల తరబడి ఆ సమస్యపై ఒక్క అధికారి స్పందించిన పాపాన పోలేదు. ఇది చింతూరు ఐటిడికు కూత వేటు దూరంలో ఎర్రంపేటలోని ప్రధాన రహదారి పక్కనే ఉన్న, డ్రైనేజీ యొక్క పరిస్థితి. డివిజన్ కేంద్రంలోనే ఇలాంటి పరిస్థితి ఉంటే మారుమూల గ్రామాల్లో ఎలాంటి పరిస్థితి ఉంటుందో అర్థం చేసుకోవచ్చు, అంతేకాక చింతూరులోని ప్రధాన రహదారిపై, పైలెట్ ప్రాజెక్టు యొక్క పైపు నీళ్లు, ఉదయం నుంచి సాయంత్రం వరకు పారుతూ రోడ్డు మొత్తం బురద మయంగా మారుతుంది,



సంబంధిత అధికారులు ఒకటి రెండు సార్లు మరమ్మత్తులు చేసినా, ఆ నీటి యొక్క లీకేజీని కట్టడి చేయడంలో విఫలం చెందారు. ఇది 4 మండలాలకు ప్రధాన కేంద్రమైన చింతూరు ఐటిడిఏ సమీపంలోని ప్రాంతాల పరిస్థితి. దీనిపై స్థానికులతో పాటు రహదారిపై ప్రయాణించేవారు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దానిపై చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## పెంటకోట మోహన్ పొలంలో భారీ కార్తీక వన సమారాధన

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం లింగంపర్తిలో జనసేన నాయకుడు పెంటకోట మోహన్ వ్యవసాయ క్షేత్రంలో సోమవారం భారీ కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పెంటకోట మోహన్, సత్యవేణి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి ఉసిరి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెంటకోట మోహన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ పొలంలో నిర్వహిస్తున్న కార్తీక వన సమారాధన కార్యక్రమానికి పార్టీలకతీతంగా వచ్చి అన్న ప్రసాదం స్వీకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు



తెలియజేశారు. ఈ కార్తీక వన సమారాధన ఎమ్మెల్సీ అనంత బాబు, నాయకులు వరుపుల తమ్మయ్యబాబు, బదిరెడ్డి గోవిందు, అలమండ చల మయ్య, మేడిశెట్టి సూర్యకిరణ్, దాసం శేషారావు, బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి, మైరాల కనకారావు నల్లల రామకృష్ణ, మీసాల రాజు, భీశెట్టి అప్పలరాజు, భేరి అరవిందస్వామి, శీరం శ్రీను,బుద్ధ గణేష్,ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.


### అగ్ని బాధిత కుటుంబానికి
## హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ చేయూత



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం,చూచిరేవుల గూడెం గ్రామం నందు ఈనెల 20 వ తేది బుధవారం రాత్రి తెల్లం ముత్తయ్య నివాసం ఉంటున్న ఇల్లు అగ్నికి ఆహుతై కుటుంబం పూర్తిగా నిరాశ్రయుల య్యారు. వారి కుటుంబాన్ని ఆదుకోవాలనే సదుద్దేశంతో పల్లూరు-మర్రిగూడెం గ్రామాలకు చెందిన హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మరియు దాతల నుంచి విరాళాలు సేకరించి బాధితులకు అండగా మేమున్నాం అని ధైర్యం చెబుతూ కుటుంబానికి 25 కేజీల బియ్యం, నెలకి సరిపడా నిత్యవసర సరుకులు, దుప్పట్లు మరియు వస్త్రములను సంస్థ అధ్యక్షులు ఆవుల రంజిత్ కుమార్, ప్రధాన కార్యదర్శి కర్నాటి సాయి ప్రదీప్ ల ఆదేశాల మేరకు ఉపాధ్యక్షులు కర్నాటి సత్యనరేష్, సహాయ కార్యదర్శిలు ఆవుల వెంకటేష్, కంటే ప్రతాప్ మరియు సభ్యులు ఆదివారం ఉదయం బాధిత కుటుంబానికి అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకోవడానికి తమ వంతు ఆర్థిక సహాయం అందించి సహకరించిన అందరికీ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రచార కార్యదర్శులు నస్కూరి ప్రశాంత్, సభ్యులు ఆవుల శ్రావణ్ కుమార్, నస్కూరి సతీష్ కుమార్, పూరేటి శ్యామ్ వర్ధన్ మరియు సభ్యులు పాల్గొన్నారు.

## విద్యా, వైద్యానికి సీఎం చంద్రబాబు పెద్దపీట: పిల్లి దంపతులు

**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** రాష్ట్రంలో విద్యా, వైద్యానికి సీఎం చంద్రబాబు పెద్దపీట వేస్తున్నారని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి దంపతులు అన్నారు. నియోజకవర్గంలో పలువురికి మంజూరైన ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను సోమవారం వలసపాకలలోని తమ నివాసం వద్ద నియోజక వర్గంలోని రూరల్, కరప మండలాలకు చెందిన దేవతా అప్పల నరసింహం కు రూ.20వేలు, చాట్ర శిరోమణికి రూ.77219 లు, గరికిన కాసులమ్మకి రూ.34719 లు, యాసలపు రామలక్ష్మికి రూ.140457లు మొత్తంగా రూ.2,72,395ల చెక్కులను లబ్దిదారుల కుటుంబ సభ్యులకు పిల్లి దంపతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ సత్యనా



రాయణమూర్తి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిబలిజ వన సమారాధన సూపర్ సక్సెస్

### మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం శుభపరిణామం మంత్రి సుభాష్

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉభయ రాష్ట్రాల శెట్టి బలిజ వన సమారాధన ఆత్మీయ సమ్మేళనం సూపర్ సక్సెస్ అయిందని, అధిక సంఖ్యలో వచ్చిన మహిళలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం అమలాపురంలో ఉన్న తన నివాసంలో పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యువత కూడా నేను ఇచ్చిన పిలుపు మేరకు



సమన్వయంతో ఎటు వంటి అర్భటాల చేయకుం డా వచ్చి కార్యక్రమం విజయ వంతం చేసినందుకు ధన్యవాదములు తెలిపారు. ముఖ్యంగా ఎటువంటి అవాంఛనియా సంఘటనలు చోటు చేసుకోకుండా, ట్రాఫిక్ స్తంభించకుండా విధులు నిర్వహించిన పోలీసు శాఖ వారికి ప్రత్యే కించి కృతజ్ఞతలు చెప్పారు. ఈ సమావేశంలో వాసంశెట్టి చినబాబు దొంగ శ్రీను, రాయుడు సతృష్, జగదీష్, చోల్లంగి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.


### సాయిప్రియ సేవా సమితి
## కార్తీక వన సమారాధన



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం చేబ్రోలు కేంద్రంగా పిఠాపురం, ప్రత్తిపాడు, తుని నియోజకవర్గాల్లో వివిధ సామూహిక ప్రజల సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోన్న ఆధ్యాత్మిక కార్యక్రమాలను కూడా ప్రోత్సాహిస్తోంది. ఇందులో భాగంగానే భారతీయ హిందూ సంస్కృతి సంప్రదాయ కార్తీక మాస వన సమారాధన, సహపంక్తి భోజన సంప్రదాయాలను ప్రోత్సాహిస్తోంది. ఈ కోవలో పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు విజయదుర్గ అమ్మ ఆలయం నుండి శంఖవరం మండలం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానానికి పాదయాత్రగా విచ్చేసిన భక్తులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అభిమానులకు అన్నవరంలో మధ్యాహ్నం కార్తీక వన భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత కూడా ఏడాది ఇలాగే నిర్వహించారు. అలాగే రెండో సంవత్సరం కూడా ఆదివారం ఉదయం 11 గంటలకు అన్నవరం జాతీయ రహదారి బైపాస్ రోడ్డు నుండి అన్నవరం గ్రామంలోకి వెళ్ళే మూడు రోడ్ల కూడలిలోని తోటలో ఈ వనసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ముందుగా నిర్దేశించిన ఆత్మీయులు అందరికీ సాయిప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు, ఛైర్మన్ జ్యోతుల శ్రీనివాసు, గంగాభవాని సాదర ఆహ్వానం పలికారు.

### శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి వారి
## నాల్గవ వార్షికోత్సవానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్తపేట మండలం గొలకోటివారిపాలెంలో వేంచేసి ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి వారి నాల్గవ వార్షికోత్సవానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో



సత్యానందరావుకు పూర్ణకుంభం మరియు మేళతాళాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా అందరికీ ఉండాలని కోరుకున్నానని అన్నారు ఈ నిర్వహిస్తున్న మాధవ్‌ను అభినం



దించారు. ఆలయానికి కావాల్సిన అభివృద్ధితో పాటు గ్రామంలో కూడా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీని వాస్, ధరణాల రామకృష్ణ, రెడ్డీ తాతాజీ,సరేలా సరితా రాజబాబు, చిలకలపూడి సుబ్రహ్మణ్యం, గోలకోటి యేసు, గోలకోటి సీతారామం మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా సారాను విక్రయిస్తున్న ముగ్గురి అరెస్ట్

**కొత్తపేట/ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ పరిధిలోని ఆలమూరు, మండపేట మండలాల్లో నిబంధనలకు విరుద్ధంగా సారాను విక్రయిస్తున్న ముగ్గురి అరెస్ట్ జరిగింది. ఆలమూరు ఎక్సైజ్ సీఐ ఐడి. నాగేశ్వరరావు కథనం ప్రకారం సారాను విక్రయిస్తున్నారన్న






పక్కా సమాచారంతో ఎక్సైజ్ పోలీసులు మడికి, బడుగువానిలంక, మండపేట మండలంలోని కేశవరం గ్రామాల్లో దాడులు నిర్వహించారు, ఈదాడుల్లో మార్గన దుర్గారావు (మడికి), మారిశెట్టి లక్ష్మణరావు (బడుగువానిలంక), కడగల రాముడు (కేశవరం) ను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 35 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు సీఐ నాగేశ్వరరావు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఉమా కొప్పులింగేశ్వరస్వామి ఆలయంలో దీపోత్సవం.. అన్న సమారాధనలో స్థానిక ఎమ్మెల్యే

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్తపేట మండలం పలివెల గ్రామంలో వేంచేసి ఉన్న ఉమా కొప్పులింగేశ్వరస్వామి ఆలయంలో దీపోత్సవం మరియు అన్న సమారాధనకు స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దీపాలను వెలిగించి దీపోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కుటుంబ సభ్యులతో






కలిసి అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇటీవల షార్ట్ సర్క్యూట్‌తో ఇళ్ళు దగ్ధం

### బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వేగుళ్ళ

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మండలం, చెల్లూరు గ్రామంలో ఎస్.సి ఏరియాలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా రెండు తాటాకు ఇల్లులు పూర్తిగా దగ్ధమై ఇంట్లో ఉన్న వస్తువులు, సామాన్లుతో పాటు పిల్లల విద్యకు సంబంధించిన సర్టిఫికెట్లు పూర్తిగా కాలిపోయి నిరాశ్రయులైన యాళ్ళ ఏసు, యాళ్ళ సుందరరావు లను వారి కుటుంబ సభ్యులను సోమవారం రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పరామర్శించారు. అసెంబ్లి సమావేశాలు ముగిసిన అనంతరం నియోజకవర్గానికి వచ్చిన ఎమ్మెల్యే వేగుళ్ళకు విషయం తెలిసి సోమవారం సంఘటనా స్థలానికి చేరుకుని భాదిత కుటుంబాలను



పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని ఎమ్మె ల్యే అన్నారు. ఈ పరామర్శలో నూని ఏసుబాబు, పసల విధ్యాధర్, మోరంపూడి రాజ్ కుమార్, దేవు శ్రీను, కాదా శ్రీను, దార్ల రమేష్, అడ్డగాళ్ళ నరేష్, కొండేపూడి శివ, కొప్పిశెట్టి సత్యనారాయణ, తదితర్లు ఉన్నారు.




## కార్తీక పౌర్ణమి సందర్భంగా పుణ్య స్థానాలు ఆచరిస్తున్న భక్తులు

- ఫోటోలు బై : కే టి వి. రామకృష్ణ









## సత్య విద్య ఫస్ట్ ఎయిడ్ లో ఉచిత మెగా మెడికల్ క్యాంపు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ముగ్గుపేటలోని సత్య విద్య ఫస్ట్ ఎయిడ్ లో శ్రీ భాను తేజ మల్టీ స్పెషాలిటీ సహకారంతో గ్రామీణ వైద్యులు తెల్ల మేకల సూర్య కృష్ణ ఆధ్వర్యం లో ఆదివారం ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో భాను తేజ మల్టీ స్పెషాలిటీ అధినేత క్రిటికల్ కేర్ వైద్య నిపుణులు డాక్టర్ హరి భాను తేజ,డాక్టర్ నజాముద్దీన్ సుమారుగా 100 మందికి పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. భాను తేజ హాస్పిటల్ సిబ్బంది రామకృష్ణ, మార్కెటింగ్ సిబ్బంది బొల్లి రామకృష్ణ, ప్రకాష్,వాసు ల్యాబ్ ప్రసాద్, జీఎన్ఎంలు, బీఎస్సీ నర్సింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెల్ల మేకల సూర్య కృష్ణ మాట్లాడుతూ ప్రతి ఆదివారం షుగరు , బి.పి పరీక్షలు సత్య విద్య ఫస్ట్ ఎయిడ్ లో ఉచితంగా పరీక్షలు చేస్తామని తెలియజేశారు.



# గత ప్రభుత్వం ఇచ్చిన పట్టాలకు స్థలం చూపించండి

- రాజమండ్రి లో తీవ్రంగా ఉన్న ఇళ్ల స్థలాల సమస్య
- సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు పట్టణాలలో పేదలకు 2 సెంట్లు ఇళ్ల స్థలం ఇవ్వాలని గత ప్రభుత్వం అప్పటి ఎంపీ భరత్ ఇచ్చిన పట్టాలకు స్థలాలు చూపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు డిమాండ్ చేశారు.సోమవారం సీపీఐ నగర కమిటీ ఆధ్వర్యంలో సింహాచలనగర్, హుక్కుంపేట తదితర వార్డులలో పేదలను నుండి ఇళ్ల స్థలాలు వ్రాస్తున్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు పట్టణాల్లో 1సెంటు చొప్పున ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చారని ఆ ఇళ్ల స్థలాలు పట్టణాలకు సుదూరంగా నివాసయోగ్యం కాని ప్రాంతాలలో కేటా యించారని అందులో చాలామంది పేదలకు ఇప్పటి వరకు ఇళ్లస్థలాలు చూపలే దన్నారు. ప్రభుత్వం ఇచ్చే 1సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని సిపిఐ ఆనాడే వైసిపి ప్రభుత్వానికి చెప్పిన ప్పటికీ ఖాతరు చేయకుండా మొండిగా ముందు కెళ్లిందని, కాకి లెక్కలతో 32 లక్షల మందికి ఇళ్లపట్టాలు యిచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాల పట్ల సుముఖత చూపలేదు పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం రూ. 1,80,000/-లు మాత్రమే ప్రకటించారని ఆ ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తిచే య లేమని పేదలెవ్వరూ కూడా ఇంటి నిర్మాణం చేపట్టలేదన్నారు. వైసిపి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్లస్థలాలు, పట్టాలు నిరుపయోగంగా మారాయిని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్లస్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ముఖ్యమంత్రి గారు అదేవిధంగా హామీ ఇస్తూ, ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షల చొప్పున ఇస్తామని చెప్పారని, ఇంటి స్థలాల కేటాయింపు పట్ల చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సానుకూలమని అందుకు సిపిఐ స్వాగతిస్తున్నాదని, సిమెంటు, ఇసుక, ఇటుక,



ఇనుము, కంకర తదితర సామాగ్రి ధరలు పెరిగిన రీత్యా రూ.5 లక్షలకు పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయాలని సిపిఐ తరుపున విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఇళ్లస్థలాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లో, గ్రామాల్లో నివాసయోగ్యంమైన, గృహ నిర్మాణానికి అనువైన ప్రాంతాల ను గుర్తించాలని కోరారు.వైసిపి ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన లే-అవుట్లను మార్పుచేసి పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు చొప్పున ఇళ్లస్థలాలను కేటాయించాలి. రోడ్లు, విద్యుత్, త్రాగునీరు, డ్రైనేజీ పారుదల వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వి కొండలరావు , మహిళా సమాఖ్య జిల్లా కన్వీనర్ కె లావణ్య, నగర కార్యవర్గ సభ్యులు టి.నాగేశ్వరరావు, కొండవతి డీఎచ్పీఎస్ త్రిమూర్తులు పేద ప్రజలు అధిక సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారు.

## కార్పొరేట్ మీడియా వార్తలతో
# ఆంధ్రప్రదేశ్ వెలిగిపోతుందట



- ప్రత్యేక హెూదా - విభజన హామీలు అమలు కాకుండా అభివృద్ధి సాధ్యమా..!
- పోలవరం ప్రాజెక్ట్ నత్త నడక
- విజయవాడ, విశాఖ మెట్రో చక చకా అట నిజామా !
- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాదని పవన్ కళ్యాణ్ ప్రకటనలో నిజముందా !
- మేడా శ్రీనివాస్ ,ఆశ్చర్యం , రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్..

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ కు కార్పొరేట్ మీడియా ప్రచార నిధులు వద్దు - నిజమైన నిధులు కావాలి అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ వారంతపు సమావేశానికి అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ అదే కార్పొరేట్ మీడియా ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ సంధర్భంగా మేడా మాట్లాడుతూ కొన్ని కార్పొరేట్ మీడియా వార్తల కధనాలతో ఆంధ్రప్రదేశ్ వెలిగిపోతుందంటు పుంకాను పుంకాలుగా వార్త కధనాలతో ఆశలు కల్పిస్తున్నాయని , వాస్తవానికి కేంద్రం నిధులు మోడీ సర్కార్ సొంత రాజకీయ అవసరాలు మేరకే విడుదల చేస్తున్నారని ,ఆ నిధులు గ్రాంట్ గా వచ్చినవా ! ఋణంగా విడుదల చేసినవా అనేది నేటికి స్పష్టత లేకుండా పోయిందని , నేతల రాజకీయ అవసరాలకు చేస్తున్న అప్పులు మాత్రం ఆంధ్రుల నెత్తిపై మోయలేని భారంగా వుంటుందని,ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లో ఏ ఒక్క అభివృద్ధి లేకపోయినా వడ్డీగా సుమారు 100 కోట్లు పైభడి కడుతున్నారని కాకి లెక్కలు హల్ చల్ చేస్తున్నాయని ,ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం నేటికి సరైన లెక్కలు లేని విధంగా సుమారు 15 వేల కోట్లు పైభడి అప్పులు చేసినట్టు చెప్పుతున్నారని ,కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పే లెక్కలకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చెప్పే అప్పుల లెక్కలకు అస్సలు పొంతన లేకుండా పోయిందని, అప్పుల ముసుగులో దోపిడి జరుగుతుందని, అప్పులతో ఆంధ్రులు మోయలేని బారంతో తరాలు అంతరించి పోతున్నాయని,కొన్ని కార్పొరేట్ మీడియా వార్త కధనాలు కారణంగా ఆంధ్రప్రదేశ్ లో నిజం చచ్చిపోతుందని ,



అబద్దాలే నిజాలుగా ప్రచారంలో వుంటున్నాయని, ఆంధ్రప్రదేశ్ వెలిగిపోతుంది అంటు వార్తలు వ్రాస్తున్న కొన్ని కార్పొరేట్ మీడియా సంస్థలు ఆంధ్ర రాష్ట్రం ఎక్కడ ఎలా వెలిగి పోతుందని అయన అన్నారు. ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ సర్వ శ్రీ సిమ్మా దుర్గారావు, ఎం.డి హుస్సేన్, వర్ధనపు శరత్ కుమార్, ఆకుల మణికాంత్, గుడ్ల దుర్గాప్రసాద్, బసా సోనియా,వల్లి శ్రీనివాస రావు, సుంకర వెంకట భాస్కర రంగారావు, బత్తెన శివన్నారాయణ, మాసా అప్పాయమ్మ, మసా రాజులమ్మ, నాగురి అన్నపూర్ణ,సింహాద్రి తిలక్, బంకపల్లి సత్తిబాబు, పసుపులేటి వీర్రాజు, మాసా బాబీ, బండి అతిధి, కందుల వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదులు రక్షణ చట్టం చేసే వరకు మా పోరాటం ఆగదు




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు ముప్పాళ్ళ న్యాయవాదుల రక్షణ చట్టం చేసేవరకు మా పోరాటం ఆగదని ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు ముప్పాళ్ళ సుబ్బారావు పేర్కొన్నారు. తమిళనాడులో న్యాయవాదిపై జరిగిన దాడి ఘటన నిరసిస్తూ రాజమండ్రి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం న్యాయవాదుల విధుల బహిష్కరణ చేశారు. అనంతరం బార్ అసోసియేషన్ బయట ధర్నా నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు తవ్వల వీరేంద్రనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు ముప్పాళ్ళ సుబ్బారావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాను రాను దేశంలో న్యాయవాదులకు రక్షణ కరువైందని, రోజు రోజుకీ దాడులు ఎక్కువ అవుతున్నాయి అన్నారు. తమిళనాడులో పట్టపగలే కోర్టు సమీపంలో న్యాయవాదిపై జరిగిన దాడి దారుణం అన్నారు. తక్షణం కేంద్రం న్యాయవాదుల రక్షణ చట్టాన్ని చేయాలని డిమాండ్ చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు తవ్వల వీరేంద్రనాథ్ మాట్లాడుతూ నిరంతరం న్యాయ పరిరక్షణ కోసం పోరాడే న్యాయవాదులకు రక్షణ చట్టం లేకపోవడం శోచనీయమని, ఎప్పటికైనా కేంద్రం ఈ చట్టాన్ని తీసుకురావాలన్నారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ నాగదేవర స్వర్ణ పాప, ట్రెజరర్ కర్ర హనుమంతరావు, జాయింట్ సెక్రటరీ ధర్నాల కోట వెంకటేశ్వరరావు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ కాశీ శ్రీనివాసరావు, లైబ్రరీ సెక్రటరీ కొత్తపల్లి శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పి ఎల్ ఎన్ ప్రసాద్, పిట్ట చంద్రశేఖర్, బీర అరుణ్ కుమార్, వాడ్రేవు మల్లపు రాజు, కే కృష్ణమోహన్, ఆర్ రాధాకృష్ణ, కె.వి.ప్రసాద్, పివి నాగరాజు, కొమ్ము సుధీర్, కే వెంకటలక్ష్మి, తలాటం పాండురంగ, పి.రాజు, చక్రి, మణికంఠ, దుండి ప్రభాకర్, సూర్ రెడ్డి శ్రీనివాస్, నరసింహారాజు, ఏ ఎం ఎస్ వి ప్రసాద్, సూర్ రెడ్డి రమేష్, ప్రీతం తదితరులు పాల్గొన్నారు.

# దిరాజమండ్రి మైక్ అండ్ లైటింగ్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

**అధ్యక్షులుగా గుల్లిపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా పొట్నూరి వసంత కుమార్, కోశాధికారిగా బెవర రామారావు- గౌరవ అధ్యక్షులుగా బొట్ల సూర్యారావు**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ది రాజమండ్రి మైక్ అండ్ లైటింగ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా గుల్లిపల్లి వెంకటేశ్వరరావు,సెక్రటరీగా పొట్నూరి వసంతకుమార్, ట్రెజరర్ గా బెవర రామారావు ఎన్నికయ్యారు. స్థానిక నెహ్రూ నగర్ షాదీఖానాలో సోమవారం జరిగిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఈమేరకు ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా బొట్ల సూర్యారావు ను ఎన్ను కున్నారు. 4 వ సారి ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. గుల్లిపల్లి వెంకటేశ్వరరావు అసోసియేషన్ లో సభ్యుల అభ్యున్నతికి విశేష కృషి చేస్తున్నారు. ఈసందర్బంగ ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళనుంచి అసోసియేషన్ కి భవనం ఏర్పాటు చేయాలని ప్రయత్నం చేస్తున్నామని గుర్తు




చేశారు. ప్రభుత్వ దృష్టికి, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి సొంత భవనం సమకూర్చడానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. సభ్యులకు ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.పలువురు సభ్యులు పాల్గొని నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

# నిత్య విద్యార్థి డాక్టర్ కర్రి రామారెడ్డికి పద్మశ్రీ రావాలి

- తాజాగా 13 కోర్సులు పూర్తి .. ఆరు కోర్సులలో టాపర్
- ఫిఫ్టీ డిగ్రీలు పూర్తిచేసిన నిత్య విద్యార్థికి పలువురి అభినందన

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రముఖ మానసిక వైద్యుడు, డాక్టర్ బీసీ రాయ్ పురస్కార గ్రహీత డాక్టర్ కర్రి రామారెడ్డి నిరంతర విద్యాప్రయాణానికి ప్రేరణగా నిలుస్తూ,మరో విశిష్ట మైలురాయి చేరుకున్నారు. తాజాగా 13 కోర్సులు పూర్తిచేసి, అందులో ఆరు కోర్సులలో టాపర్స్ లో ఒకరిగా నిలిచారు. ఇందులో 11కోర్సులు రాజీవ్ గాంధీ డిగ్రీ కాలేజీలో పరీక్షలు రాసి పూర్తిచేశారు. ఇప్పటికే మూడు డాక్టరేట్లు,ఐదు ఎల్ఎల్ ఎం లు, ఎంబిఏ, ఎంసిఎ, ఎంఎటిక్, ఎంఎ, ఎంకామ్...ఇలా విభిన్నంగా డిగ్రీలమీద డిగ్రీలు సాధిస్తూ, విభిన్న రంగాలలో వివిధ క్వాలిఫికేషన్స్ కలిగిన ప్రపంచ రికార్డుల్లో నిలిచిన డాక్టర్ రామారెడ్డి విద్యాప్రస్థానం ఇప్పుడు మరింత ప్రభావవంతం గా మారింది. ఈనేపధ్యంలో స్థానిక దానవాయిపేటలోని మానస హాస్పిటల్ లో సోమవారం ఉదయం మాజీ ఎంపీ జివి హర్షకుమార్, ఆర్ ఆర్ ఎస్ ప్రాంత కార్యకారిణి ఓలేటి సత్యనారాయణ, ఐ ఎం ఏ నగర అధ్యక్షుడు డా.గురుప్రసాద్, పివిఎస్ కృష్ణారావు లతో కల్సి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో డా రామారెడ్డి మాట్లాడుతూ ఒకే సెమిస్టర్ అంటే జూలై - డిసెంబరు 2024 లో 11 ఎన్ పిటిఈఎల్ కోర్సులు, దాంతో పాటు రెండు ఎన్ పిటిఈఎల్ ప్లస్ కోర్సులు కూడా కల్పి 13 కోర్సులు ఒక్కసారే చేసినట్లు వివరించారు. ఈ 11 ఎన్ పిటిఈఎల్ కోర్సుల్లో ఆరు కోర్సుల లో టాపర్లలో ఒకరుగా నిలిచినట్లు తెలిపారు. ఒకే సెమిస్టర్ లో ఏదైనా మూడు కోర్సులకు టాపర్ గా వస్తే ఎన్ పిటిఈఎల్ సూపర్ స్టార్ విభాగం లో చేరుస్తారని, ఆరు కోర్సులకి టాపర్ గా వచ్చి ఆ కేటగిరీకి అర్హత సంపాదించినట్లు ఆయన సంతోషం వ్యక్తంచేశారు. ఇలా అన్నికోర్సులు కూడా ప్రథమశ్రేణికి సమంగా, డిస్టింక్షన్ కి సమానం, అలాగే 90శాతం పైనమార్కులతో సాదించడం ఆనందంగా ఉందన్నారు. ఎన్ పిటిఈఎల్ అంటే ఐఐటి ల సముదాయమన్నారు. 11 రెగ్యులర్ ఎన్ పి టి ఈ ఎల్ కోర్సులలో 4 కాన్పూర్ ఐఐటిలో, 3 రూర్కీ ఐఐటిలో ,2 మద్రాస్ ఐ ఐ టి లో పూర్తిచేసినట్లు డా రామారెడ్డి చెప్పారు. ఈ పరీక్షలన్నీ రాజీవ్ గాంధీ కాలేజీ కేంద్రంలో రాసినట్లు ఆయన చెబుతూ, కాలేజీ అధినేత హర్షకుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. రూర్కీ ఐ ఐ టి లో,కాన్పూర్ ఐ ఐ టి లోఒక్కొక్కటి చొప్పున రెండు ఎన్ పి టి ఈ ఎల్ ప్లస్ కోర్సులు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సరికొత్త విజయంతో పాటు ఇప్పటికే సాధించిన కోర్సులు - డాక్టరేట్లు పిజీలు డిగ్రీలు డిప్లమాలు సర్టిఫికెట్లు అన్నీ కలిపి యాభై పూర్తయ్యాయని ఆయన చెప్పారు. ఈ కోర్సులు అన్నీ కూడా ఏదో ఆషామాషీ వ్యవహారంగా కాకుండా చదువు ద్వారానే, పరీక్షలు రాయడం ద్వారానే, సాధించినవని, ఇందులో ఏ ఒక్కటి కూడా ఆనరరీ డిగ్రీ, ఫెలోషిప్, పదవివలన వచ్చినవి మాత్రం కాదని డాక్టర్ రామారెడ్డి స్పష్టం చేసారు. రోజు లేచిన దగ్గర నుంచి వృత్తి చేసుకుంటూ, నిత్యకృత్యంగా ఏ ఏ కార్యక్రమాలు చేస్తామో చదువు కూడా అలాగే భాగంగా మారిందని ఆయన చెప్పారు. విద్యాసాధన నిరంతర శ్రమ, పట్టుదలతో వస్తుందని, పదువుకు వయస్సుతో సంబంధం లేదని ఆయన పేర్కొన్నారు. ఊపిరి ఉన్నంతవరకు నా విద్యా ప్రస్థానం కొనసాగుతూనే ఉంటుందని డాక్టర్ రామారెడ్డి పునరుద్ఘాటించారు.




ఈయన విజేత మాత్రమే కాదు,చదువు కోసం నిరంతరం కృషి చేయాలనే వ్యక్తి. ఆయన నిస్సంశయంగా ఎల్లనిందారు. ఆవశ్యకతను ప్రతి ఒక్కరికి సూచించే ఒక ప్రేరణాత్మక వ్యక్తిగా పలువురు కొనియాడారు. హర్షకుమార్ మాట్లాడుతూ ఒకే రంగంలో డిగ్రీలు చేయడం చూస్తుంటామని, కానీ ఒకదానికి ఒకటి సంబంధమే లేకుండా డా రామారెడ్డి చేస్తున్న డిగ్రీలు మాములు విషయం కాదన్నారు. ఇటువంటి వ్యక్తి మన రాజమండ్రికి చెందడం మనందరికీ ,ఊరికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. పద్మశ్రీ పురస్కారం రావాలని ఆకాంక్షించారు. డా గురుప్రసాద్ మాట్లాడుతూ చిన్నతనం నుంచి రామారెడ్డి విజయాలను చూసి ఎదిగానని , ఇలాంటి వ్యక్తి ఇక్కడ ఉండడం అందరికీ గర్వకారణ మని పేర్కొన్నారు. ఈసారి తప్పకుండా పద్మశ్రీ రావాలని అయన ఆకాంక్షించారు. ఓలేటి సత్యనారాయణ మాట్లాడుతూ తనకున్న జ్ఞాన సంపన్నంతో ఎదుటి వారికి చెప్పడమే కాకుండా ఆచరించి చూపించి, తనకు ఉన్న దాంట్లో ఆనందంగా ఏవిధంగా ఎదుటివారికి ఇవ్వాలో చేసి చూపించి మహాభారతంలో ని భీష్ముడు ఆదర్శంగా నిలిచాడని ప్రస్తావించారు. అదే తరహాలో డా రామారెడ్డి నిలుస్తున్నారడంలో ఎలాంటి సందేహం లేదన్నారు.

## నారా రామ్మూర్తినాయుడు కుటుంబాన్ని
# పరామర్శించిన స్వర్ణాంధ్ర బృందం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే స్వర్ణాంధ్ర సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు నారా రామ్మూర్తి నాయుడు మరణం తీరనిలోటని స్వర్ణాంధ్ర ప్రధాన కార్యదర్శి లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు అన్నారు.సోమవారం మధ్యాహ్నం తిరుపతి జిల్లా నారావారిపల్లెలో రామ్మూర్తి నాయుడు కుటుంబ సభ్యులను రాంబాబు మిత్ర బృందంతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా రామ్మూర్తి నాయుడు చేతుల మీదుగా ప్రారంభించబడిన స్వర్ణాంధ్ర సేవా సంస్థ గత 27 సంవత్సరాలుగా సమాజానికి చేస్తున్న సేవలను వారి కుటుంబ సభ్యులకు,కుమారులు సినీ హీరో నారా రోహిత్,నారా గిరీష్, రామ్మూర్తి నాయుడు భార్య ఇందిరలకు వివరించారు. రామ్మూర్తి నాయుడు ప్రోత్సాహం, సహకారం స్వర్ణాంధ్ర సేవ సంస్థ అభివృద్ధిలో ఎంతగానో ఉందని రాంబాబు వారికి వివరించారు. రామ్మూర్తి నాయుడు మంచి స్నేహశీలిగా మెలిగే వారని స్వర్ణాంధ్ర సేవా కార్యక్రమాల లో పాల్గొనేటప్పుడు అనేక సేవా సంస్థలకు ఆయన విరివిగా విరాళాలు అందించే వారిని గుర్తు చేసుకున్నారు. రామ్మూర్తి నాయుడు సతీమణి నారా ఇందిరా ఇతర కుటుంబ సభ్యులు స్వర్ణాంధ్ర సేవలు గురించి విని ఎక్కడో రాజమండ్రిలో రామ్మూర్తి నాయుడు స్నేహ బృందం ఆయన సంస్మరణ పేరున పలు సేవా కార్యక్రమాలు చేయడం రాజమండ్రి తో ఆయన అనుబంధాన్ని వివరిస్తున్నప్పుడు ఎంతో ఆసక్తిగా



విన్నారు. రామ్మూర్తి నాయుడు కుటుంబ సభ్యులు భవిష్యత్తులో స్వర్ణాంధ్ర సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరగా అందుకు వారు సమ్మతించినట్లు రాంబాబు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర వ్యవస్థాపకులు పడాల రామిరెడ్డి, నార్ని వంశీ, తిరుపతి ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఆర్ ఆర్ రెడ్డి, సాయికృష్ణ, సారథి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





## క్రీడాకారుల్లో నైపుణ్యత పెంచడానికి క్రీడలు దోహదం చేస్తాయి

**- విజయ్ బ్యాట్మెంటన్ అకాడమీ లో రాజమండ్రి ఇంటర్నల్ టోర్నమెంట్**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక లాలాచెరువులో విజయ్ బ్యాట్మెంటన్ అకాడమీలో రాజమండ్రి ఇంటర్నల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ కోచ్ విజయ ఆధ్వర్యం నిర్వహించారు.ముఖ్య అతిథిగా జనసేన పార్టీ రాజమహేంద్రవరం సిటీ ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ (అనుశ్రీ) పాల్గొని,విన్నర్స్, రన్నర్స్ కు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అనుశ్రీ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు క్రీడలు చాలా అవసరం,నగర క్రీడాకారులకు ఇలాంటి టోర్నమెంట్ జరుగుతూ ఉంటే వాళ్లలో నైపుణ్యాన్ని మరింత ఉత్తేజ పరుస్తుందని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్ కుమార్,డాక్టర్ యాళ్ళ ప్రదీప్ కుమార్,నగర జనసేన ఉపాధ్యక్షులు గుత్తుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి నల్లంశెట్టి వీరబాబు పాల్గొన్నారు.



## బత్తుల ఆధ్వర్యంలో జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి శంకుస్థాపన

**- జిల్లాకే తలమానికం కానున్న కార్యాలయం.**

కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో మధురపూడి విమానాశ్రయం ఎదురుగా సుమారు ఐదు ఎకరాలలో సకలహంగులతో కూడిన జనసేన పార్టీ కేంద్ర కార్యాలయానికి శంకుస్థాపన చేశారు. సోమవారం తెల్లవారుజామున బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో వేద పండితులు గణపతి హెూమం, వాస్తు పూజ, రుద్ర హెూమం వంటి హెూమాలను ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ హైదరాబాద్, అమరావతి నుంచి జిల్లాకు వచ్చినప్పుడు అన్ని వసతులతో కూడిన కార్యాలయంలో విశ్రాంతిగా తీసుకోవడంతో పాటు జిల్లాలో రాజకీయ సమావేశాల నిర్వహణకు అనుకూలంగా ఉంటుందన్నారు. భవిష్యత్ రాజకీయాలకు అనుగుణంగా అన్ని హంగులతో కూడిన సాంకేతిక పరిజ్ఞానంతో కార్యాలయం నిర్మిస్తున్నారు. ఈ కార్యాలయం జనసేన పార్టీకి జిల్లాలోనే తలమానికం కానుంది. ఈ కార్యక్రమానికి జన సైనికులు, వీర మహిళలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





### నరసన్న అన్న సమారాధనకు

## ఏపీఆర్ చౌదరి 25 వేలు విరాళం



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న అన్న సమారాధనకు ప్రతిరోజు భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తుతున్నారు. కార్తీక సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని నరసన్న అన్న సమారాధనకు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏపీఆర్ చౌదరి 25 వేల రూపాయలు విరాళాన్ని తనయుడు అడపా సుధీర్ చేతుల మీదుగా నరసన్న సేవా కమిటీ సభ్యులకు అందజేశారు.

ఈ సందర్భంగా నరసన్న సేవా కమిటీ సభ్యులు ఏపీఆర్ చౌదరి తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు తనకాల నాగే శ్వరరావు, ఇసుకపల్లి రాజారావు, రొంగల శ్రీని వాస్, పసుపులేటి బాపిరాజు, పచారి నర సింహమూర్తి, తగరంపూడి గణపతి, చింతల కన్నారావు,పెనకటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కళలతో ఆధ్యాత్మికత భారతీయ సంస్కృతి : నిర్మల ప్రభాకర్



**హైదరాబాద్, నల్లకుంట, విశ్వం వాయిస్ న్యూస్:** భారతీయ నృత్యాలు ఆధ్యాత్మికతను ఆత్మా నందాన్ని కలిగిస్తాయని ప్రసిద్ధ నృత్య గురువు నిర్మలా ప్రభాకర్ అన్నారు.శ్రీశృంగేరి శంకర మఠం (నల్లకుంట) సౌజన్యంతో ,శ్రీఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్,శ్రీరాఘవ కూచి పూడి నాట్య సంగీత కళా నికేతన్ సంయుక్త ఆధ్వర్యంలో , కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమం ఆదివారం సాయంత్రం నిర్వహించారు. నాట్య గురువు కే సాయి శ్రావ్య శిష్యురాళ్లు ప్రదర్శించిన కార్యక్రమానికి ప్రసిద్ధ నాట్య గురువు లయన్ నిర్మల ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై కళాకారులను సత్కరించి ప్రసంగించారు. నిర్మల ప్రభాకర్ మాట్లాడుతూ అవకాశం,అభిరుచి కల్పిస్తే ప్రతి ఒక్కరూ తమ తమ కళలలో రాణిస్తారని ,తల్లిదండ్రుల ప్రోత్సాహం అందుకు ప్రధాన కారణమై, పిల్లలు నృత్య సంగీత, సాహిత్యాలలో సాధికారతను సాధిస్తారని తద్వారా మన సంస్కృతి వెల్లి విరుస్తుందని అన్నారు . కీర్తి పురస్కార గ్రహీత రఘుశ్రీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కళా రంగ ప్రముఖులు మద్దాలి రఘురాం, లక్కరాజు నిర్మల, కొండపల్లి నరసింహారావు,కె సాయిశ్రావ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.నాట్య గురువు సాయి శ్రావ్య శిష్యురాళ్లు,తనయ శ్రీ, లాస్య,ఈశా, గౌరీ, తేజ, కీర్తి, శ్రద్ధ, తన్విక శ్రీ, సాయి శ్రావ్యా తదితరులు గణేషకేతం, మధురాష్టకం, మహా లక్ష్మి అష్టకం, గిరిజా కళ్యాణం తదితర కూచి పూడి అంశాలను ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు పొందారు. కార్తీక మాసంలో హరిహరులను కళారూపాల్లో ప్రదర్శించటం భారతీయ సంస్కారం అని వక్తలు కొనియాడారు .శ్రీ శృంగేరి శంకర మఠం ఇస్తున్న సౌజన్యం కళలకు ప్రోత్సాహాన్ని ఇస్తున్నారని శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పాలపర్తి సంధ్యారాణి అన్నారు.

## రుడా చైర్మన్‌కు క్రెడాయ్ అభినందనలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ (రుడా) చైర్మన్‌గా బాధ్యతలు స్వీక రించిన బొడ్డు వెంకట రమణ చౌదరిని క్రెడాయ్ రాజమహేంద్రవరం చాప్టర్ ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. స్థానిక జెఎన్ రోడ్‌లో ఉన్న చెరుకూరి కన్వెన్షన్ సెంటర్‌లో ఆదివారం జరిగిన బొడ్డు వెంకట రమణ చౌదరి అభినందన సత్కారోత్సవ కార్యక్రమానికి హాజరైన క్రెడాయ్ ప్రతినిధులు ఆయనకు పుష్పగుచ్ఛం అందచేసి అభినందనలు తెలిపారు. గౌరవ చైర్మన్ బుడ్డిగ శ్రీనివాస్, చైర్మన్ సూరవరపు శ్రీనివాస కుమార్, అధ్యక్షుడు మన్యం సంతోష్ ఫణికుమార్, ఉపాధ్యక్షులు రెడ్డి రామకృష్ణ, మట్టపల్లి రంగ ప్రసాద్, పూడి వెంకట శ్రీనివాసరావు, స్టేట్ జాయింట్ సెక్రటరీ వెలుమూరి భీమశంకర్, ప్రధాన కార్యదర్శి చల్లా బాల మురళీకృష్ణ, కోశాధికారి టివిఎల్ నరసింహారావు, సంయుక్త కార్యదర్శులు జివివి సుబ్రహ్మణ్యం,వై.గురుదేవ్, కోనా మోహనరావు,కమిటీ సభ్యులు బళ్లా వరప్రసాద్, వాసం త్రిమూర్తులు, యెజ్జు శ్రీనివాస కిరణ్, అరిగెల పృథ్వీ చరణ్, కాట్రు మల్లిఖార్జునరావు, రావిపాటి రఘు గణేష్ తదితరులు ఆయనను కలిసిన వారిలో ఉన్నారు.ఆయన ఆధ్వర్యంలో రుడా మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఘనంగా మండల స్థాయి జాతీయ రాజ్యాంగ దినోత్సవం పోటీలు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్** తూర్పుగోదావరి జిల్లా స్థానిక సీతానగరం సత్యమాంబ మెమో రియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు మండల స్థాయి జాతీయ రాజ్యాంగ దినోత్సవం పోటీలు ఘనంగా నిర్వహించడం జరిగింది. వ్యాసరచన వకృత్వం క్విజ్ రన్నింగ్ పాటలు వంటి వివిధ విభాగాలలో పోటీలు నిర్వ హిం చారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కన్నూరి సతీష్ బాబు అధ్య క్షతన జరుగగా ఉపాధ్యాయులు పి.డి. సింహాద్రి, శంకర్రావు, ఎ .డి.ప్రసాద్, శ్రీలక్ష్మి, ఎం వి వి ప్రసాద్, రాజేష్, బ్రహ్మాజీ, విజయ్ కుమార్, సీఆర్పీ ప్రసాద్, చంటిబాబు, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల నుండి 45 మంది విద్యార్థులు పాల్గొన్నారు. బాలుర రన్నింగ్ విభాగంలో ఏ. మధు నాగ సాయి సీతానగరం, టి సూర్య కిరణ్ వంగల పూడి, జి హర్షవర్ధన్ బాబు చిన్న కొండే పూడి, బాలికలలో పి. బాల శ్రీ దుర్గ సీతానగరం, ఎం. పాప సీతానగరం, బి రమ్యభారతి వెదుళ్ళపల్లి, క్విజ్ లో కె.వి సాయి కిరణ్, కుమార్, జిల్లా పరిషత్ హై స్కూల్ రఘుదేవపురం, వకృత్వం లో సాయి సత్య గణేష్ రఘుదేవపురం, ఏ.హారిక సీతానగరం, కె. వరుణ్ రఘుదేవపురం, డిబేట్లో టి. జాహ్నవి వెదురుపల్లి, ఎంఎన్ లలిత వెదుళ్ళపల్లి గెలుపొందారు.

## 26 నుంచి విధుశేఖర భారతీ మహాస్వామి ధర్మ విజయ యాత్ర

- **27న శృంగేరి మఠంలో దత్తపాదుకల పున: ప్రతిష్ట**
- **త్యాగరాజ ప్రాంగణంలో అనుగ్రహ భాషణం**
- **29న విరించి వానప్రస్థాశ్రమం సందర్శన**
- **భక్తులు తరలి రావాలని కమిటీ ప్రతినిధుల విజ్ఞప్తి**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** శ్రీశృంగేరి శారదా పీఠాధీశులు జగద్గురు అనంతశ్రీ విభూషిత శ్రీ భారతీ తీర్ధ మహాస్వామి వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో శ్రీ శృంగేరి జగద్గురువులు శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారి ధర్మ విజ యాత్రలో భాగంగా ఈనెల 26, 27, 28, 29 తేదీల్లో రాజమహేంద్రవరం విచ్చేస్తున్నారు. గోదావరి గట్టున ఉన్న శ్రీశృంగేరి శంకర మఠం, శ్రీ త్యాగ రామ నారాయణ దాస సేవా సమితి ప్రాంగణాల్లో జరిగే పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నారు. దీనికి సంబంధించిన వివరాలను స్థానిక త్యాగరాజ నారా యణ దాస సేవా సమితిలో జరిగిన మీడియా సమావేశంలో కార్యక్రమాల కన్వీనర్లు విశ్వనాథం భాస్కరరామ్, మద్దూరి శివసుబ్బారావు, శంకరమఠం ధర్మాదికారి వేలూరి బాలాజీ, వేదుల శేషగిరి వరప్రసాద్, గౌతమీ నేత్రాలయం సిఇఓ వి.విజయకు మార్ వెల్లడిరచారు. భాస్కరరామ్ మాట్లాడుతూ 26వ తేదీ మంగళవారం సాయంత్రం 6 గంటలకు శృంగేరి మఠం వద్దకు జగద్గురువుల ఆగమనం, పూర్ణకుంభ స్వాగతం, 6.30 గంటలకు వేదస్వస్తి, నాదస్వరం, నామ సంకీర్తనలతో శోభాయాత్ర శంకరమఠం నుంచి త్యాగరాజ నారాయణ దాస సేవా సమితి ప్రాంగణం వరకు, 7 గంటలకు శంకరమఠం ధర్మాధికారి వేలూరి బాలాజీ దంపతులచే ధూళిపాద పూజ, విశ్వనాథం భాస్కరరామ్ దంపతులచే ఫల సమర్పణ, హెూతా సీతారామ శాస్త్రి దంపతులచే వస్త్ర సమర్పణ జరుగుతుందన్నారు. రాత్రి 7:30 గంటలకు: స్వాగత సభకు ప్రాచార్య శలాక రఘునాథ శర్మచే స్వాగత పత్ర సమర్పణ అనంతరం జగద్గురువుల అనుగ్రహ భాషణం, మహా మహెూపాధ్యాయ విశ్వనాథ గోపాల కృష్ణ శాస్త్రిచే శృంగేరి పీఠ వైభవ ప్రవచనం, శ్రీ చంద్రమౌళీశ్వర పూజ (శ్రీత్యాగరాజ ప్రాంగణంలో) ఉంటుందన్నారు. 27వ తేదీ బుధవారం ఉదయం 8 గంట లకు సమితి ప్రాంగణంలో శ్రీ చంద్రమౌళీశ్వర పూజ, 9 గంటలకు శ్రీ శారదాంబ, శ్రీ శంకరాచార్య శ్రీ దత్తాత్రేయ స్వామి వారల విగ్రహ ప్రతిష్టలు, కుంభాభిషేకం, శిఖరాభిషేకం, 1910 సంవత్సరంలో శ్రీ వాసుదేవానంద సరస్వతి స్వామి వారు ప్రతిష్ఠించిన దత్త పాదుకల పునఃప్రతిష్ట శ్రీ శృంగేరి శంకర మఠంలో జరుగుతుందని తెలిపారు. 10:30 గంట లకు త్యాగ రాజ ప్రాంగణంలో శ్రీ జగద్గురువుల సమక్షాన వేదసభ భక్తులకు దర్శనం, 5 గంటలకు శ్రీ త్యాగరాజ ప్రాంగణంలో జగద్గురువుల సమక్షాన శతావధాని గన్నవరం లలితాదిత్యచే అష్టావధానం, పండిత సత్కారం, గురువందన సభ, శ్రీ చంద్ర మౌళీశ్వర పూజ, ప్రసాద వితరణ ఉంటుందన్నారు. 28వ తేదీ గురువారం ఉదయం 8 గంటలకు సమితి ప్రాంగణంలో శ్రీ చంద్రమౌళీశ్వర పూజ జరుగు తుందని తెలిపారు. ఉ. 8:30 గంటలకు నాయకంపల్లికి జగద్గురువుల పయనం (అనంతరం తుని ఆశ్రమ సందర్శన) అవుతారన్నారు. సాయంత్రం 5 గంటలకు డాక్టర్ ముప్పవరపు సింహాచల శాస్త్రి భాగవతార్‌చే హరికథా గానం, 7 గంటలకు త్యాగరాజ ప్రాంగణానికి జగద్గురువుల ఆగమనం, శ్రీ చంద్రమౌళీశ్వర పూజ, ప్రసాద వితరణ జరుగు తుందని వివరించారు. 29వ తేదీ ఉ. 8 గంటలకు సమితి ప్రాంగణంలో శ్రీ చంద్రమౌళేశ్వర పూజ, ఉ. 9 గంటలకు విరించి వానప్రస్థాశ్రమం సందర్శన, గురువందన సభ (విరించి మేనేజింగ్ ట్రస్టీ శ్రీ విశ్వనాథం భాస్కరరామ్ సారధ్యాన), జగద్గురువుల అనుగ్రహ భాషణం, శ్రీ శృంగేరీ పీఠం అడ్మినిస్ట్రేటర్, సిఇఓ పిఎ మురళీకి గౌరవ సత్కారం (శ్రీ విరించి వానప్రస్థాశ్రమం, గౌతమి నేత్రాలయం సంయుక్త ఆధ్వర్యాన), గౌతమి నేత్రాలయం ఆధ్వర్యంలో స్వామి వారి ఆశీస్సులతో పిల్లల అంధత్వ నివారణ, ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ మహాపాశుపతి రుద్రహెూమం, పిల్లలకు నేత్రవైద్య శిబిరం జరుగుతుందని పేర్కొన్నారు. ఉ. 10:30 గంటలకు కొంతమూరు శ్రీ దత్తాత్రేయ వేదగురుకులం సందర్శన చేస్తారని, ఉ. 11:30 గంటలకు శ్రీ త్యాగరాజ ప్రాంగణంలో భక్తులకు దర్శనాదులు ఉంటాయన్నారు. సాయంత్రం 5 గంటలకు టి.వి-5 ఆధ్వర్యాన జరిగే శివపార్వతుల కళ్యాణంలో జగద్గురువుల అనుగ్రహ భాషణం చేస్తారన్నారు. రాత్రి 8 గంటలకు శ్రీ త్యాగరాజ ప్రాంగణంలో దీపోత్సవం, గురువందన సభ చంద మౌళీశ్వర పూజ, ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. భక్తులందరూ స్వామివారి దర్శనానికి విచ్చేసి ఆయనను దర్శించుకోవాలని పిలుపునిచ్చారు. స్వామి వారి ఆజ్ఞ, ఆశీస్సులతో గౌతమీ నేత్రాలయం నిర్మాణం ఆధునాతన వైద్య సదుపాయల తో నిర్మాణం జరుగుతోందన్నారు. చిన్న పిల్లలకు వచ్చే కంటి సమస్యల పరిష్కారం, శస్త్ర చికిత్సకు సంబంధించిన రీసెర్చ్ సెంటర్ కూడా ఏర్పాటు వుతోందన్నారు. సనాతన ధర్మం గురించి హిందువులతో పాటు అం దరూ తెలుసుకోవాలనే అందుకే స్వామిజీ ఇటువంటి ధర్మ విజయ యాత్రలు నిర్వహిస్తున్నారని తెలిపారు. దత్తపీఠం చాలా పురాతనమైందని, అక్కడ పాదుకల పున: ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ధర్మాధికారి బాలాజీ వెల్లడిరచారు. ఇంకా సమావేశంలో వక్కలంక శ్రీరామ చంద్రమూర్తి, మద్దూరి శివరామ శశిభూషణ్, గౌతమీ నేత్రాలయం వైద్యుడు శ్రీనివాసరెడ్డి,డాక్టర్ పోలాప్రగడ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాంగులు అన్ని రంగాల్లో ముందుకు సాగాలి







**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చెరుకూరి గార్డెన్స్ లో కార్తీక వనసమారాధన కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు రొబ్బి విజయశేఖర్ అధ్యక్షత వ హించగా నగర ప్రధాన కార్యదర్శి కాలేపు సత్య నారా యణ మూర్తి స్వాగతం శివపార్వతులకు పూజలు నిర్వహించి స్వాగతం పలికారు. ఆటపాటలతో దే వాంగ సంఘీయులు పిల్లలు, పెద్దలు ఉదయం నుండి సాయంత్రం వరకూ ఉల్లాసంగా ఉత్సాహంగా గడి పారు. సుమారు పన్నెండు వేల మంది సంఘీ యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన జాంపేట కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు

> **ఘనంగా దేవాంగ సంఘీయుల కార్తీకవనసమారాధన**
> **పవిత్ర కార్తీక వనసమారాధన తో ఐక్యతను చాటడం శుభ సూచికం**
> **పెద్దలు కేకే సంజీవరావు, రొబ్బి విజయశేఖర్,బళ్ల శ్రీనివాసరావు**

చైర్మన్ బొమ్మన జయకుమార్ మాట్లాడుతూ శివుని తేజస్సు తో ఉద్భవించిన దేవాంగులు పవిత్ర కార్తీక మాసంలో ఈ వనసమారాధన ద్వారా కలిసి ఐక్యతను చాటడం శుభసూచికమని అన్నారు. నగర అధ్యక్షులు రొబ్బి విజయశేఖర్ మాట్లాడుతూ గత ఇరవై నాలుగు సంవత్సరాలు గా దేవాంగ సంఘీయులు ప్రతీ సంవత్సరం కార్తీక వనసమారాధన ఘనంగా నిర్వహించు కోవడం జరుగుతుందని,దేవాంగుల అన్ని రంగాల్లో ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుచ్చల రామకృష్ణ, సంఘ పెద్దలు శ్రీయుతులు కేకే సంజీవరావు, గంపా సోమలింగేశ్వరరావు (బాబు) ద్వారా పార్వతి సుందరి, చింతా చలపతి, బీరా శ్యామల రావు,బత్తుల రాజే శ్వర రావు, బళ్ళా సత్యనారాయణ, బళ్ళా సత్తిబాబు, కాలేపు బాబి,ఆశపు మల్లిబాబు, బళ్ళా సత్యవతి, పూర్ణిమ ప్రసాద్, పిచ్చిక అనిల్, అల్లక సాంభ,బళ్ళా శ్రీనివాస్, నల్లా శంకరరావు,చప్పటి జయలక్ష్మి, బొమ్మన గౌరి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు సౌభాగ్యాన్ని సృష్టించే శక్తివంతమైన ఆధార స్తంభాలు

- **మహిళా మానవత్వాన్ని మరువకు**
- **అంతర్జాతీయ మహిళా హింసా నిర్మూలనా దినోత్సవంలో డా.హిప్నో పద్మాకమలాకర్**



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్:** మహిళా మానవత్వపు పరిమళాలను మరిస్తే నిన్ను నీవు మరచినట్లేనని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసి యేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్ అన్నారు.నవంబర్ 25న అంత ర్జాతీయ మహిళా హింసా నిర్మూలనా దినోత్సవాన్ని పురస్క రించుకుని ఇందిరా పార్క్ లో సుహాసిని, నవ భారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వ హించారు. మహిళలపై హింసను అరికట్టడానికి, వారి హక్కులను రక్షించడానికి, సమాజం వారి పట్ల మానవత్వాన్ని గుర్తుంచు కోవలసిన అవసరాన్ని మరొక్కసారి స్ప ష్టంగా తెలియజేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఆమె మాట్లాడుతూ మహిళలు సౌభాగ్యాన్ని సృష్టించే శక్తివంతమైన ఆధార స్తంభాలు న్నారు. అయితే, వారిపై హింస వ్యక్తిత్వాన్ని, ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీ స్తున్నాయిని ఆవేదన వ్యక్తంచేశారు. భాగస్వామి వల్ల జరుగు తున్న కుటుంబహింస, జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం దాదాపు 30శాతం వివాహితలు కుటుంబ హింస బాధితు లేనన్నారు. ప్రతి ముగ్గు రిలోనూ ఒక మహిళ జీవిత కాలంలో ఏదో ఒక దశలో అత్యాచారానికో, వేదింపులకో, శారీరక మానసిక హంసకో గురవు తోందని తెలిపారు. ఇది కేవలం వ్యక్తుల సమస్య మాత్రమే కాకుండా, సమాజానికే సవాలన్నారు. మహిళల పట్ల మానవత్వం కలిగి ఉండటం అంటే వారిని సమానత్వంతో చూడ టమ న్నారు. వారి ఆలో చనలకు, అభిప్రా యాలకు విలువ ఇవ్వడం, వారి హక్కులను పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ అంశంపై ప్రభుత్వాలు, సంస్థలు, వ్యక్తులు కలసికట్టుగా పని చేయాలన్నారు . మహిళలపై హింస అరికట్టడంలో చట్టాల కంటే ముందు మానవత్వమే మార్గదర్శిగా నిలవాలని తెలిపారు. మహిళలు భయపడకుండా, సురక్షితంగా జీవించే హక్కును గౌరవించడం సమాజం కనీస బాధ్యత అని అన్నారు. పవర్ వైపు పైనించి మన హక్కులను కాపాడు కుందామని అన్నారు. ఈ సందర్భంగా “మహిళా మానవత్వాన్ని మరువకు” అనే సందేశంతో అందరికీ విజ్ఞప్తి చేయడం జరుగుతుందని తెలిపారు. జ్యోతిరాజా మాట్లాడుతూ ఈ రోజు మనం ప్రతి కుటుంబంలో, ప్రతి పాఠశాలలో, ప్రతి కార్యాల యం లో మహిళలకు అండగా నిలిచి, హింసకు వ్యతిరేకంగా మన గళం వినిపిద్దాం అన్నారు.

ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి జ్యోతి రాజా,సుహాసిని,డాన్సర్ రాజ్యలక్ష్మి, హెూమియోపతి డా.విశాల, గీత, దివ్య, అరుందతి, లలిత, సత్యలక్ష్మి, రేణుకా, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 50 వసంతాల రాజమండ్రి, కొవ్వూరు రైల్ రోడ్ బ్రిడ్జ్

**- ఆసియా ఖండంలోనే అతిపెద్ద వారధి - నిర్మించడంలో కాటన్ దొర అద్భుతమైన ఆలోచన - గోదావరి ప్రజలలో అన్నం పెట్టిన దేవుడు కాటన్ దొర**



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాటన్ దొర అని గోదావరి ప్రజలు అభిమానంగా పిలుచుకొనే జనరల్ సర్ ఆర్థర్ కాటన్ బ్రిటిషు సైనికాధికారి మరియు నీటిపారుదల ఇంజనీరు. కాటన్ తన జీవితాన్ని బ్రిటిషు భారత సామ్రాజ్యములో నీటిపారుదల, నావికాయోగ్యమైన కాలువలు కట్టించడానికి ధారపోశాడు. ఆంధ్రప్రదేశ్లో ధవళేశ్వరం ఆనకట్ట నిర్మించి ఎన్నో లక్షల ఎకరాలకు గోదావరి జలాలు అందేలా చేసి చిరస్మరణీయుడైయ్యాడు. 18వ శతాబ్దంలో పవిత్ర జీవనదికి ఇరువైపుల ఉన్న ఉభయగోదావరి జిల్లాలు అతివృష్టి , వరద ముంపు, అనావృష్టి , కరువుకాటకాలతో విలవిలలాడాయి. 1833లో అనావృష్టి వల్ల కలిగిన కరువుతో రెడు లక్షల ప్రజలు తుడిచుపెట్టుకు పోయారు. అలాగే 1839లో ఉప్పెన, కరువు మరింతమందిని పొట్టన పెట్టుకొంది. దీంతో గోదావరి నది నీటికి అడ్డుకట్ట కట్ట వేయాలని కాటన్ నిర్ణయం తీసుకొని,తన ఆలోచనలను నిజం చేస్తూ జలాశయం నిర్మించారు. రైలుమార్గాలు వేసిన తరువాత వచ్చిన ఫలితాలనూ కాలువల వలన వచ్చిన వాటిని పోల్చి బాగోగులు చూపాడు. 1879–80లో కరువు విషయమై నియమించబడిన ఫామిన్ కమిషన్ కూడా సాగునీటి పథకాల అవశ్యకత, ప్రాధాన్యతను నొక్కిచెప్పి, కాటన్ వాదనను సమర్థించాయి. గోదావరిపై ధవళేశ్వరం వద్ద ఆనకట్ట రూపొందింది. 1847 – 52 మధ్య కాలంలో గోదావరిపై తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం వద్ద ఆనకట్టను పూర్తిచేశారు. దీంతో క్షామపీడితమైన గోదావరి డెల్టా సస్యశ్యామలమై కలకలలాడింది. తగ్గిపోతున్న జనసంఖ్య మూడు రెట్లు పెరిగింది. సుమారు ఆరు లక్షల ఎకరాల భూమి పంట పండించడానికి వచ్చింది. ఈ మహత్కార్యాన్ని ఆయన కేవలం అయిదేళ్లలో పూర్తి చేయడం గమనార్హం. కాటన్ దొర గోదావరిపై నిర్మించిన ఆనకట్ట, ఉభయగోదావరి జిల్లాలలోని రైతుల ఆర్థిక, జీవనగతులను మార్చేసి, తమపాలిట దుఃఖదాయినిగా ఉన్న గోదావరిని, ప్రాణహితగా మార్చిన భగీరథుడుగా కాటన్ దొర ఈ రెండు జిల్లాల ప్రజలగుండెల్లో నిలచిపోయాడు. గోదావరి జిల్లాలకు మణిహారంగా నిలిచిన రాజమండ్రి రోడ్ కం రైలు బ్రిడ్జి 50 వసంతాలను పూర్తి చేసుకుంది. 1974 సంవత్సరంలో ప్రారంభోత్సవం జరుపుకున్న ఈ బ్రిడ్జి 50 ఏళ్లుగా ప్రజలకు సేవలందిస్తుంది. అంతేకాకుండా ఆసియా ఖండంలోనే అతి పొడవైన రెండవ రోడ్ కం రైల్వే బ్రిడ్జిగా చరిత్రకు ఎక్కిన ఘనత రాజమండ్రి, కొవ్వూరు వారధికి దక్కింది. దీనిపై నిత్యం పదివేలకు పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తారని అంచనా. 60 ఏళ్లు సామర్థ్యంతో నిర్మించిన ఈ బ్రిడ్జి మనుగడ మరో 20 ఏళ్లు పెంచే విధంగా భారీ వాహనాల రాకపోకలను నిషేధించే విధంగా అదేశాలు జారిచేయడం జరిగింది. ఈ బ్రిడ్జి శిథిలమైన చోట పునరుద్ధరణ పనులను చేయడం జరిగింది. ఈ వంతెన గోదావరి



నదిని రైలు, రోడ్డు మార్గాల ఉండటం ప్రాముఖ్యత. రాజమహేంద్రవరం నగరానికి, రైలు,రోడ్డు ప్రయాణాన్ని సమర్థవంతంగా అనుసంధానం చేస్తూ,వాణిజ్య, ఇతర రవాణా అవసరాలను తీర్చడానికి ఈ వంతెన కీలకమైన పాత్ర పోసిస్తుంది. రాజమహేంద్రవరం రోడ్డు-రైలు వంతెన భారతదేశంలోని ప్రాచీన వంతెనల్లో ఒకటిగా చరిత్రలో నిలిచింది. ఉభయ గోదావరి జిల్లాలను కలిపే ఆత్మీయ వారధిగా రాజమండ్రి కొవ్వూరు మధ్య నిర్మించబడిన ఈ బ్రిడ్జిని 1974 నవంబరు 23న అప్పటి రాష్ట్రపతి ఫ్రకుద్దీన్ అలీ అహ్మద్ ఉధృతిగా జాతికి అంకితం చేశారు. ఈ వంతెన గోదావరి జిల్లాలను కలిపే అపురూపమైన రూపాకల్పనతో ప్రాధాన్యత కలిగిన రైల్ కమ్ రోడ్ బ్రిడ్జిగా వుంది. ఈ వంతెనను ఇంజినీరింగ్ అద్భుతంగా పరిగణించడమే కాకుండా రాజమండ్రి రోడ్లో మలుపులను స్మార్ట్గా డిజైన్ చెయ్యడంలో అప్పటి ఇంజనీరింగ్ ప్రతిభ కనబడుతుంది. అంతే కాకుండా భారతదేశంలో అతి పొడవైన రైల్ కమ్ రోడ్ బ్రిడ్జిల్లో మూడో స్థానంలో వుంది.

# అపార్ ఐడి నమోదు విద్యార్థికి అత్యంత కీలకం..

## జిల్లా కలెక్టర్ అర్.మహేష్కుమార్

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం నవంబర్ 25: అపార్ ఐడి నమోదు విద్యా ర్థికి అత్యంత కీలకమని పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు ఎక్కడ చదివింది సులభంగా తెలుస్తుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నుండి వివిధ మండలాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఉచిత ఇసుక పాలసీ ధాన్యం సేకరణ ప్రజా సమస్యల పరిష్కార వేదిక వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలు, రీ సర్వే సరిహద్దు రాళ్ల పై పేర్లు తొలగింపు అర్జీల పరిష్కారం, నరేగా అనుసంధానంతో పల్లె పండుగ కార్యక్రమాలు సంక్రాంతి నాటికి పూర్తి, డిసెంబరు ఒకటో తేదీ సెలవు దినం కావున సామాజిక భద్రతా పింఛన్లు ఈ నెల 30నే పంపిణీ,అపార్ ఐడిల నమోదు ఎన్ పి సి ఐ లింకు పురోగతి అంశాలపై సమీ క్షించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలలో అపార్ నమోద నూటికి నూరు శాతం పూర్తి చేయాలన్నారు అపార్ ఐడిలు జనరేట్ చేసేందుకు అవసరమైన ఆధార్, జనన తేదీ, స్కూల్ సర్టిఫికేట్ల మధ్య వ్యత్యాసాలను సరిది ద్దాలన్నారు జిల్లాలో ఒకటి నుంచి పదో తరగతి వరకు 83% పూర్తయిందని మిగిలిన ప్రక్రియను పూర్తి చేయా లని జిల్లా కలెక్టర్ విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండి యా, యు. పి.ఐ.ద్వారా కస్టమర్లకు క్రెడిట్ లైన్లను అందించడానికి బ్యాం కులను ఆర్.బి.ఐ.అనుమతించిందన్నారు. సచివా లయ సంక్షేమ సహాయకులు పోస్టల్ అధికారుల సమన్వయంతో ఖాతాకు ఆధార్ నెంబర్ లింక్ చేయించాలని, లబ్దిదారులు బ్యాంకుకు వెళ్లకుండానే మొబైల్లోనే చేసుకునే విధానం అందుబాటులో తెచ్చిందని ఖాతాదారులు ముందుగా ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథక ఫలాలను ఆధార్ ప్రామాణికంగా నేరుగా పొందే వెసులు బాటు కలుగుతుందన్నారు. ప్రక్రియలో మిగిలి ఉన్న 20% లింకేజ్ జనరేషన్ మూడు రోజుల్లో పూర్తి చేయాలన్నారు సూక్ష్మ చిన్న మధ్య తరహా ఎంటర్ప్రైజెస్ ఎంఎస్ఎం ఈ సర్వే ఈనెల 29 నుంచి ప్రారంభించి జిల్లాలో ఉన్న 96 వేల యూనిట్ల సర్వేను డిసెం బర్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలన్నారు. నీటి వినియోగదారుల సంఘాలు దశలవారీగా నిర్వహించేం దుకు ముందస్తు ఏర్పాటు చేపట్టాలన్నారు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లను వేగవంతం చేయాలన్నారు వసతి గృహాలు రెసిడెన్షియల్ పాఠశాల మరమ్మత్తుల అంచనాల నివేదికలను రానున్న మూడు రోజుల్లో పూర్తి స్థాయిలో అందించాలని ఆదేశించారు డిసెంబరు ఒకటో తేదీన ఆదివారం సెలవు దినం కావున ముందు రోజైన నవంబర్ 30 శనివారం నాడే సామాజిక భద్రత పింఛ న్లు పంపిణీ



చేయాలని ఆదేశించారు ప్రభుత్వం మూడు నెలల వరకు పింఛన్ పొందే అవకాశాన్ని కల్పించిం దని అదేవిధంగా పింఛన్ దారుడు మరణిస్తే అతని భార్యకు వితంతు పింఛన్ కొనసాగించే అవకాశం ప్రభుత్వం కల్పించింద న్నారు. ఈనెల 28 ,29 తేదీలలో తుఫాన్ మూలంగా వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున ధాన్యం రైతులు ధాన్యం కోతలు నిలుపుదల చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాస్థాయి అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి గాను సీనియర్ అసిస్టెంట్ స్థాయి నోడల్ అధికారిగా నియమించి అతని సెల్ నెంబరు డిఆర్ఓ వారికి సమర్పించాలని ఆదేశిం చారు. నరేగా అనుసం ధానంతో పల్లె పండుగ కార్యక్రమంలో ప్రారంభించిన నిర్మాణ పనులు అయినా రోడ్లు పశువుల షెడ్లు వేగవం తం చేసి సంక్రాంతి నాటికి పూర్తి చేయాలని ఆదేశిం చారు. ధాన్యం కొనుగోలు సంబం ధించి అన్ని ఏర్పాట్లు పటిష్టంగా వించాలని రైతులకు ఎఫ్టిఓలు జనరేట్ చేస్తూ సకాలంలో నిధులు చెల్లించాలన్నారు ఏ మాత్రం ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు గైకొనాలన్నారు. వంతెనలు బ్రిడ్జిలు వంటి కట్టడాలు ఉన్నచోట్ల 500 మీటర్ల పరిధిలో ఇసుక తవ్వకాలు నిర్వహించ రాదని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి, డిఆర్ఓ వి మదన్మోహన్రావు జిల్లా అధికారులు పాల్గొన్నారు.


### ఆఖరి కార్తీక సోమవారం సందర్భంగా
## అఖండ దీపాలంకరణ



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం దుడ్డువారి అగ్రహారం లో వేంచేసియున్న శ్రీ బాల విద్యార్థి గణపతి ఆలయం నందు బాల విద్యార్థి గణపతి సంఘం ఆద్వర్యంలో ఆఖరి కార్తీక సోమవారం సందర్భంగా అఖండ దీపాలంకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లో మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని దీపాలంకరణ చేసి స్వామి వారి పూజ కార్యక్రమాలు నిర్వహించారు

### విజయదుర్గ భవాని శిబిరం ఆధ్వర్యంలో
## దక్షిణవీధి రామాలయంలో కార్తీక దిపోత్సవం







**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :**అంబెడ్కర్ కొనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం రావులపాలెం గ్రామం లో పురాతనం నుంచి వెంచేసియున్న దక్షిణ వీధి రామాలయం లో శ్రీ విజయదుర్గ భవాని శిబిరం ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా ఘనంగా సహస్ర దిపోత్సవం నిర్వహించారు. ముందుగా అర్చక స్వామి కండవల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అయోధ్య రాముడు చిత్రం, విన్నూతనంగా సర్పం పై శివలింగం చిత్రం గోవింద నామాలు వివిధ రకాల రంగులు, పూలతో అలంకరించి చుట్టూ సహస్ర దీపాలతో అలంకరణ చేసి శ్రీ పార్వతి పరమేశ్వరులకు పూజలు చేసి దీపారాధనలు చేసారు. అనంతరం భక్తులు, మహిళలు భక్తితో దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమం లో విజయదుర్గ భవాని శిబిరం సభ్యులు కోట బుజ్జి, కర్రి సుబ్బారెడ్డి, మానే సాయి, కూరసాల నారాయణ, మట్టా పండు, మేడపాటి వికాస్ రెడ్డి,కడలి సురేంద్ర, కోరాడ స్వామి, బండారి వెంకట్, కర్రి సందీప్ రెడ్డి, ఆకుల లోవరాజు తదితరులు పాల్గొన్నారు

## పలువురికి ఎమ్మెల్యే వేగుళ్ళ పరామర్శ

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలో వెదురు పాక, చెల్లూరు గ్రామాలలో ఇటీవల మరణించిన పలువురి కుటుంబ సభ్యులను సోమవారం శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు పరామర్శించారు. వెదురుపాకలో కన్నె రాముడు, సత్తి వరలక్ష్మి, చెల్లూరులో యినపకోళ్ళ వెంకట్రావు, ఇసంపల్లి నరసమ్మ, బొడ్డు సత్యవతి, కాకులపాటి పుల్లయ్య కుటుంబ సభ్యులను, ఎమ్మెల్యే పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ పరామర్శలలో ఎమ్మెల్యే వెంట పాలచర్ల శిరీష్, శెట్టి రవి, తీగిరెడ్డి ప్రశాంత్, కనపర్తి సుబ్రహ్మణ్యం, గంటి సూర్యా రావు, మాపాటి దుర్గాప్రసాద్, అవిడి సూరిబాబు, గంటి సత్తిపండు, పలివెల వెంకన్న, పిల్లి గణేశ్వర రావు, పలివెల జానకి రామన్న, కుక్కల సత్తిబాబు, కుక్కల సత్యనారాయణ, పలివెల దుర్గాప్రసాద్, ముసిని రాజేష్, పాలచర్ల దత్తాత్రేయ, కొవ్వూరి చంటి రెడ్డి, నాగిరెడ్డి, వాసంశెట్టి సాయి, కటారి రామకృష్ణ, బత్తుల ఏసు, నూని ఏసుబాబు, పసల విధ్యాధర్, మోరంపూడి రాజ్ కుమార్, దేవు శ్రీను, కాదా శ్రీను, దార్ల రమేష్, అడ్డగాళ్ళ నరేష్, కొండేపూడి శివ, కొప్పిశెట్టి సత్యనారాయణ, బొల్లి తారకరామారావు, యాదగని శ్రీనివాస్, నిచ్చెనకోళ్ళ విజయ్, బోగుళ్ళ జానకిరామ్, గరికిపాటి భద్రరావు, రిమ్మలపూడి వెంకట్రావు, పిల్లా తాతాలు, పిల్లా శ్రీనివాస్, పండా వీర్రాజు, నాగదేవర ప్రసాద్, ఎస్.వెంక న్న, ఎ.సూర్యచంద్రరావు, కోడి సుబ్రహ్మణ్యం, తదితర్లు ఉన్నారు.

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వెన్నపు సుధాకర్

**పెరవలి, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర బహుజన్ లాయర్స్ ఫారం ప్రధాన కార్యదర్శిగా వెన్నపు సుధాకర్ నియామకం. పెరవలి మండలం కానూరు గ్రామానికి చెందిన న్యాయవాది వెన్నపు సుధాకర్ను బహుజన లాయర్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

# ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అర్.మహేష్కుమార్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం నవంబర్ 25: ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించేం దుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పకడ్బందీగా నిర్వహి స్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మం ద్వారా అందే ప్రతి అర్జీ పైనా ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టరు జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషా%శీ%తి, డిఆర్ఓ, మదన్ మోహన్ రావు, డి ఆర్ డి ఎ పి డి శివశంకర్ ప్రసాద్ డ్వామా పీడి మధుసూదన్ ప్రజల నుంచి 180 వినతులను స్వీకరించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏరోజు కారోజే తమ లాగిన్ కి వచ్చిన అర్జీలను ఓపెన్ చేయాలని, సమస్యను వీలైనంత త్వరగా పరి ష్కరించేందుకు కృషిచే యాలని అధికారులకు సూచించారు. జిల్లాస్థాయి లోనే కాకుండా మండల, మునిసిపల్, డివిజనల్ స్థాయిలోనూ అర్జీల స్వీక రణకు ప్రభుత్వం ఏర్పా ట్లు చేసినందున ఈ అవ కాశాన్ని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలన్నా రు. డివిజన్, మండల స్థాయిల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. ప్రజలు అందజేసిన అర్జీల గూర్చి సంబంధిత జిల్లా, మండల స్థాయి అధికారు లతో మాట్లాడి పరిష్కారా నికి ఆదేశాలుజారీ చేయా లన్నారు. అర్జీలు రీ ఓపెన్ కాకుండా సత్వర పరి ష్కారం చూపాలని తెలిపారు గ్రామ, మండల స్థాయిలో పరిష్కారం కావలసిన సమస్యల గూర్చి కూడా ప్రజలు జిల్లా కార్యాలయానికి వస్తున్నారని, అందువల న ప్రజలకు డబ్బు, సమ యం వృదా అవుతున్నా యన్నారు. ప్రతి సోమవా రం జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాలలో గల తహశీల్దార్ మరియు ఎమ్.పి. డి.ఒ కార్యాల యంల వద్ద ఉదయం 10 గంటల నుండి మద్యా హ్నాం 1 గంట వరకు ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం నిర్వహించ బడుతున్నదనే విషయా న్ని ప్రజలకు తెలియ జేయాలని, గ్రామ స్థా యిలో ప్రచారం చేయాలని జిల్లా కలెక్టరు తెలిపా రు. మండల కార్యాల యంలో అందజేసిన ప్రతి ధరఖాస్తుపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, తీసుకున్న చర్యలను సమీక్షించడం జరుగుతుందని జిల్లా కలెక్టరు తెలిపారు. కావున అచ్చట కూడా ప్రజలు సమస్యల



పరిష్కారం కొరకు దరఖాస్తు చేసుకొనవ చ్చునన్నారు. మండల, మున్సిపాలిటీ స్థాయిలో పరిష్కారం కాని సమస్య లను మాత్రమే జిల్లా స్థాయి పిజిఆర్ఎస్ లో సమర్పించాలని సూచిం చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చి న అర్జీలను సకాలంలో పరిష్కరించాలని అందు కుగాను వచ్చిన ప్రతీ అర్జీని అవగాహన చేసుకోవడం, అర్జీదారుని వద్దకు వెళ్లి సమస్య గూర్చి మాట్లాడడం, సమస్య సంబంధిత శాఖ పరిధిలోనిది కాకపోతే తెలియజేయడం, అందుకు గల కారణాల ను వివరించడం, తదు పరి కార్యాచరణ పై అర్జీదారునికి అవగాహన కల్పించడం వంటి అంశా లపై అవగాహన పెంపొం దించాలని అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించా రు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmangarveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph: 9246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No 9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com